## ఎగుమతులకు అనువైన ఉత్పత్తులపై దృష్టి సాధించాలి





2లో...

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 12 : గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎగుమతుల విధానంపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎగుమతులకు అనువైన ఉత్పత్తులు, క్లస్టర్ల అభివృద్ధికి కావాల్సి న పరిస్థితులను కల్పించాల్సి న అవసరం ఉందన్నారు.


నల్లగొండ

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 13, డిసెంబర్ 2024 | 16 పేజీలు




## ఆబ్కారీ శాఖలో అంతులేని

# అవినీతి

### ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ రూటే సప"రేటు"

### తవ్వీన కొద్ది వెలుగులోకి వస్తున్న అక్రమాలు

### ఆగని గొలుసుకట్టు దోపిడి

2లో...

భువనగిరి, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆబ్కారీ శాఖలో అంతులేని అవినీతి కంపు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నిబంధనల మేరకు బెల్ట్‌షాపులను నిరోధించడంతో పాటు కల్తీ మద్యం విక్రయాలపై కొరడా జులిపించాలని క్షేత్రస్థాయిలోని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పరిధిలోని ఆలేరు,రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని బెల్ట్‌షాపుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఒక చేతితో మామూళ్ళ కవర్లు తీసుకుంటూ మరో చేతితో దాడులు చేయాలంటూ తాము ఎలా గ్రామాల్లో తిరగగలుగుతామంటూ ఎక్సైజ్ శాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది మొఖం చాటేస్తున్నారు.

## తీగ లాగితే కదులుతున్న

# డొంకలు



భువనగిరి, ప్రభాతవార్త : జిల్లాలో కొంతమంది రైస్ మిల్లర్లు సీఎంఆర్ ఇవ్వకుండా ధాన్యాన్ని పక్కదారి పట్టించిన అక్రమార్కులపై కొరడా జులిపించేందుకు అదికార యంత్రాంగం సమాయత్తం అవుతుంది. మిల్లర్ల మాయాజాలం లోపించిన అధికారుల నిఘా వైఫల్యం అనే శీర్షికతో వార్తలో ప్రచురితమైన ప్రత్యేక కథనం పట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కూపీ లాగుతున్నారు. ఫలితంగా సీఎంఆర్ ఇవ్వకుండా ధాన్యాన్ని మళ్లించిన మిల్లర్ల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. యాదాద్రి జిల్లా పరిధిలోని గుండాల,పోచంపల్లి మండలాల్లోని కొంతమంది రైస్ మిల్లర్లు కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యాన్ని మాయం చేసిన వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా సీఎంఆర్ ఇవ్వడానికి అంగీకారం కుదుర్చుకుని దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని సీఎంఆర్ ఇవ్వకుండా ధాన్యం బస్తాలను అడ్డదారుల్లో బ్లాక్ మార్కెట్‌లకు తరలించాలన్న ఆరోపణలపై అటు సివిల్‌సప్లై శాఖ ఇటు ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారులు గత నాలుగు సంవత్సరాల నుంచి ఏ మిల్లుకు సివిల్‌సప్లై శాఖ ద్వారా ఎన్ని క్వింటాల ధాన్యాన్ని దిగుమతులు చేశారో, చేసిన ధాన్యంలో నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి సీఎంఆర్ రూపకంగా ఎన్ని క్వింటాల బియ్యాన్ని అప్పగించారో అన్న కోణంలో సంబంధిత అధికారులు మిల్లుల వారీగా గణాంకాలను తవ్వే పనిలో నిమగ్నమయ్యారు.

2 లో..




### అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్ళు

### రంగంలోకి దిగనున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు

## మార్షల్ ఆర్ట్స్‌లో

# శిక్షణ



ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : ఆడపిల్లలను పాఠశాల, కళాశాలలకు పంపాలంటే తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి. ఆక తాయిల వేధింపులు అధికమవుతున్న నేపద్యంలో ఆత్మ రక్షణలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇస్తున్నారు. బాలికలు శిక్షణలో నైపుణ్యాలను నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.

2 లో..

- ఆకతాయిల వేధింపులు అడ్డుకునేందుకు దోహదం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 652 పాఠశాలల ఎంపిక
- ఆసక్తి చూపుతున్న అమ్మాయిలు
- శిక్షణను సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు, ఉపాధ్యాయులు

## నేడు నియోజకవర్గంలో

# మంత్రి ఉత్తమ్ పర్యటన

హుజూర్‌నగర్(గరిడేపల్లి), డిసెంబరు12, ప్రభాతవార్త: రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు హుజూర్ నగర్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయ పిఆర్ వో వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హెలికాప్టర్ ద్వారా నియోజకవర్గంలోని చింతలపాలెం కు చేరుకుంటారు. మల్లారెడ్డిగూడెం నుండి రామాపురం వరకు వయా రేవూరు మీదుగా రూ20 కోట్ల తో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.



2 లో..

# ఆబ్కారీ శాఖలో అంతులేని అవినీతి

మొదటి పేజి తురువాయి..

ఇదిలా ఉండగా ... రామన్నపేట, ఆలేరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఏ పల్లెలో చూసిన బెల్ట్‌షాపు దుకాణాలే దర్శనమిస్తున్నాయి. ఆలేరు ఎక్సైజ్ శాఖలో పనిచేసే సిబ్బంది మాత్రం తమ సర్కిల్ పరిధిలో ఏ ఒక్క గ్రామంలో బెల్ట్‌షాపు దుకాణాలు లేవంటూ వెనకేసుకొని రావడంతో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులకు తప్పుడు గణాంకాలు చేరవేస్తుండడం పట్ల పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ఆలేరు సర్కిల్ పరిధిలో గొలుసుకట్టు దోపిడి రోజురోజుకు పెరుగుతుందే తప్ప అడ్డుకట్ట వేసే నాథుడే కరువయ్యారు. ఈ సర్కిల్ పరిధిలోని మోటకొండూరు, ఆలేరు,యాదగిరిగుట్ట,తుర్కపల్లి, రాజాపేట, బొమ్మలరామారం మండలంలో బెల్ట్‌షాపు నిర్వహకులు అక్రమంగా మద్యం అమ్మకాలను జరపడంతో పాటు కల్తీ మద్యాన్ని మద్యం ప్రియులకు అంటగడుతూ రెండు చేతులా ముక్కుపిండి మందుబాబుల నుంచి అడ్డగోలుగా దోచుకుంటున్నారు. నెలవారీ మామూళ్లకు కక్కుర్తి పడ్డ ఎక్సైజ్ శాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది జిల్లా ఎక్సైజ్ అధికారుల పేర్లు చెప్పి అటు బెల్ట్ షాపుల నుంచి ఇటు మద్యం షాపుల నిర్వహకుల నుంచి జబర్దస్తీగా మామూళ్లు వసూలు చేస్తూ అందిన కాడికి దోచుకోవడంతో పాటు మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులపై కొరడా జులిపించాల్సిన ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సైతం మొక్కుబడి తనిఖీలతో చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి.రామన్నపేట ఎక్సైజ్ పరిధిలో చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, రామన్నపేట మండలంలో ఏ పల్లెల్లో చూసినా కల్తీ మద్యం విక్రయాలు బాహటంగానే జరుగుతున్నా ... ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఏనాడు యాదాద్రి జిల్లాలో తనిఖీలు చేసి అక్రమార్కులపై కొరడాలు జులిపించిన దాఖలాలు మచ్చుకైన కనిపించడం లేదు దీంతో జిల్లాలో అటు బెల్ట్‌షాపు నిర్వహకులు, అటు వైన్‌షాపు వ్యాపారస్తుల్లో కొంతమంది మద్యం మాఫియాతో చేతులు కలిపి సామాన్యపేద ప్రజానీకాన్ని నిట్టనిలువునా దోచుకుంటున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. యాదాద్రి జిల్లాలో సుమారుగా 82 ఎక్సైజ్ షాపులు కొనసాగుతున్నట్లు ఆ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నా ఏ ఒక్క షాపులో కల్తీ మద్యం అమ్మకాలు జరపడం లేదంటూ కితాబు ఇవ్వడంతో పాటు రాష్ట్ర స్థాయిలోని టాస్క్‌ఫోర్స్ అధికారులు జిల్లాలో తనిఖీలు చేయకుండా జిల్లా పరిధిలో పనిచేసే కొంతమంది అధికారులు రాయభారాలు నడుపుతూ రాజీ మార్గాలు కుదుర్చుతున్నట్లు సమాచారం. జిల్లాలో రోజురోజుకు పెరిగిపోతున్నా కల్తీ మద్యం అక్రమాల గుట్టు బయటకు రాకుండా నెలవారీ మామూళ్లు గుంజుతున్న ఎక్సైజ్ శాఖ సిబ్బంది తన పలుకుబడిని అధికారుల వద్ద ప్రదర్శిస్తున్నట్లు సమాచారం.

# తీగ లాగితే కదులుతున్న డొంకలు

మొదటి పేజి తురువాయి..

యాదాద్రి జిల్లా పరిధిలోని గుండాల,పోచంపల్లి మండలాల్లోని కొంతమంది రైస్ మిల్లర్లు కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యాన్ని మాయం చేసిన వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా సీఎంఆర్ ఇవ్వడానికి అంగీకారం కుదుర్చుకుని దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని సీఎంఆర్ ఇవ్వకుండా ధాన్యం బస్తాలను అడ్డదారుల్లో బ్లాక్ మార్కెట్‌లకు తరలించాలన్న ఆరోపణలపై అటు సివిల్‌సప్లైశాఖ ఇటు ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారులు గత నాలుగు సంవత్సరాల నుంచి ఏ మిల్లుకు సివిల్‌సప్లై శాఖ ద్వారా ఎన్ని క్వింటాల ధాన్యాన్ని దిగుమతులు చేశారో, చేసిన దాన్యంలో నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి సీఎంఆర్ రూపకంగా ఎన్ని క్వింటాల బియ్యాన్ని అప్పగించారో అన్న కోణంలో సంబంధిత అధికారులు మిల్లుల వారీగా గణాంకాలను తవ్వే పనిలో నిమగ్నమయ్యారు. దీంతో నిజాయతీగా ప్రభుత్వ నిబంధనల మేరకు వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రభుత్వానికి సీఎంఆర్ రూపకంగా బియ్యాన్ని ఎగుమతి చేసినప్పటికి తప్పులు చేసిన మిల్లుల నిర్వాకంతో అపవాదు మోయాల్సిన పరిస్థితి నెలకొందని, కొంతమంది మిల్లర్లు తీవ్ర ఆవేదనకు గురవుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. వాస్తవంగా ఏ మిల్లులో ఎంత దాన్యం దిగుమతి చేస్తే సీఎంఆర్ నిర్ధేశించిన గడువులోపు ప్రభుత్వానికి సరఫరా చేస్తారో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ధాన్యాన్ని దిగుమతి చేయించాల్సిన అధికారులు నిర్లక్ష్యం ధోరణి అవలంబించినందున కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యం మిల్లులో లేకుండా కొంతమంది మిల్లర్లు మాయం చేశారు. ప్రభుత్వం ఒక వైపు ధాన్యం బస్తాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించి మిల్లులో ధాన్యం లేకపోయినా నిల్వ ఉన్నట్లు అధికారులకు తప్పుడు గణాంకాలు చేరవేస్తున్న కొంతమంది మిల్లర్ల నిర్వాకం తేటతెల్లం కావడంతో ఆర్.ఆర్ యాక్ట్‌ను ప్రయోగించి సదరు మిల్లుల ఆస్తులను అటాచ్‌మెంట్ చేసుకోవాలంటూ ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేసింది. మిల్లుల కెపాసిటీ లేకుండా హడావుడి చేసి సంబంధిత అధికారులు తాత్కాలిక ఉపశమనం పొంది చేతులు దులుపుకునే అధికారులు సంబంధిత మిల్లులో ధాన్యం లేకుండా మాయం చేస్తూ అక్రమ మార్గాలు ఎంచుకున్న మిల్లుల నిర్వాకంతో ఎక్కడ తమ మెడకు ఉచ్చులు బిగించుకుంటాయోనని సంబంధిత అధికారులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. తవ్విన కొద్ది ధాన్యం దిగుమతి అక్రమాలు కొన్ని మిల్లుల్లో రోజుకో చోట వెలుగు చూస్తుండడంతో వాస్తవంగా ఏ మిల్లులో ఎంత ధాన్యం నిల్వ ఉందో, సీఎంఆర్ రావాల్సి ఉందో స్పష్టమైన గణాంకాలు తయారు చేయాలంటూ సాక్షాత్తు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ధాన్యం నిల్వల వివరాల కూపీ లాగుతున్నట్లు సమాచారం.

# నేడు నియోజకవర్గంలోమంత్రి ఉత్తమ్ పర్యటన

మొదటి పేజి తురువాయి..

మల్లారెడ్డిగూడెం నుండి రామాపురం వరకు వయా రేవూరు మీదుగా రూ20 కోట్ల తో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు . తిరిగి హెలికాప్టర్ లో హుజూర్ నగర్ కి చేరుకుని అక్కడనుంచి రోడ్డు మార్గంలో మట్టంపల్లి మండలంలోని చౌటపల్లి కి చేరుకుని చౌటపల్లి నుండి మేళ్లచెరువు వరకు రూ10 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డుపనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం హుజూర్ నగర్ మండలంలోని లింగగిరి నుండి గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు వరకు రూ 26 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు లింగగిరిలో శంకుస్థాపన , అమరవరం నుండి పాలకవీడు మండలం అలింగాపురం వరకు రూ 23 కోట్లతో నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు అమరవరం లో శంకుస్థాపన చేయనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న అధికారులు

**పెద్దవూర, డిసెంబరు 12 ప్రభాతవార్త:** ప్రజా పాలనలో భాగంగా మండలంలోని చలకుర్తి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారు జాబితా ప్రకారం పంచాయతీ కార్యదర్శి క్షేత్ర స్థాయికి వెళ్లి అరు ్వాల వివరాలు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో ప్రధానంగా బీపీఎల్ పరిధిలో ఉన్న కుటుంబమై ఉండ, ఇల్లు లేకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లలితవెంకట్ రెడ్డి, బైకాని లక్ష్మయ్య యాదవ్, ముదిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్ రెడ్డి, గగ్గనపల్లి మోహన్ రెడ్డి, పిల్లి శంకర్ యాదవ్, బోయ తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ

మొదటి పేజి తురువాయి..

ఈ క్రమంలోనే ప్రభుత్వము ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ముందుగా కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నవంబర్ 14న శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని ఈ శిక్షణ ప్రారంభించారు. ఫిబ్రవరి 13 వరకు శిక్షణ కొనసాగనుంది. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలకు విద్యను అభ్యసించే నిమిత్తం బాలికలు నిత్యం వచ్చి వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో ఆకతాయిలు వేధింపులకు గురి చేయడము కొనసాగుతుంది. దీంతో పరిస్థితులను సమీక్షించిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టింది. సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాథమిక పాఠశాలలు, 199 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. నల్లగొండ జిల్లాలో 15 ప్రాథమిక, 262 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 3 ప్రాథమిక పాఠశాల లు, 169 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి బాలికలకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇస్తున్నారు. ఇందుకుగాను శిక్షణ ఇచ్చే వారిని నియమించి ఒక్కొక్కరికి నెలకు 5000 రూపాయలు వేతనము చెల్లిస్తున్నారు. రాణి ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మరక్ష శిక్షణ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అమలవుతుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో మూడు నెలల పాటు వారానికి మూడు సెషన్ల చొప్పున నెలకు 12 సెక్షన్లు శిక్షణ ఇవ్వనున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించడంతో బాలికలు కూడా శిక్షణ తీసుకోవడం పట్ల ఆసక్తి చూపుతున్నారు. ఆత్మ రక్షణతో పాటు శారీరక దృఢత్వము, మానసిక ఉల్లాసం కలుగుతుంది. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో కూడా ఈ శిక్షణ ఇస్తున్నారు. సమగ్ర శిక్ష కార్యక్రమం కింద మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. క్రీడల అభివృద్ధి అధికారి సహకారంతో ఆయా పాఠశాలలకు శిక్షణ ఇచ్చే వారిని కేటాయించి రోజు బాలికలకు శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల బలోపేతం విషయంలో ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తూ మరింత అభివృద్ధి చేసేందుకు పాఠశాలలపై ఫోకస్ పెట్టింది. ప్రతి సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలను పరిశీలిస్తే అమ్మాయిల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అమ్మాయిలు చేరుతున్నారు. ఈ క్రమంలో వారికి ఆత్మరక్షణ కల్పించేందుకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో తోడ్పడుతుంది. ఇప్పటికే ప్రభుత్వము పాఠశాలల్లో రూపొందించిన టైం టేబుల్ లో వ్యాయామ పిరియడ్స్ ను కూడా కేటాయించిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగా విద్యార్థులకు ఆటల్లో శిక్షణ ఇస్తున్నారు. చదువుతోపాటు క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇవ్వడం వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఎగుమతులకు అనువైన ఉత్పత్తులపై దృష్టి సాధించాలి

మొదటి పేజి తురువాయి..



అలాగే ఎగుమతులకు అవసరమయ్యే ఉత్పత్తుల విషయంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రోత్సాహా2 ఇస్తామని ,ఎస్ హెచ్ జి మహిళా సంఘాలు, ఉత్పత్తుల ఏర్పాటుపై ముందుకు వచ్చినట్లయితే వారికి అవసరమైన భూమిని తక్కువ రేటుకు ఇస్తామని ఆయన తెలిపారు. ఎఫ్ఐఈఓ కులకర్ణి మాట్లాడుతూ ఎగుమతులకు అనువైన పరిశ్రమల ఏర్పాటు గురించి, వాటి విధానం గురించి వివరించారు. ఐ టి ఆర్ సి టి ఎస్ ఐ ఐ సి అధికారి క్లస్టర్ ఏర్పాటు చేసుకునే విధానం, క్లస్టర్ల గురించి తెలిపారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ ,హార్టికల్చర్ డిడి సాయిబాబా, నాబార్డ్ , డిఆర్డిఓ అధికారులు ,టి ఎస్ ఐ ఐ సి అధికారులు, కట్టంగూరు ఎఫ్ టి ఓ అధ్యక్షులు నంద్యాల నరసింహారెడ్డి, రైస్ మిల్లర్ల అధ్యక్షులు, రైస్ మిల్లర్లు, పవర్లూమ్ అసోసియేషన్ అధ్యక్షులు, స్వయం సహాయక మహిళా సంఘాల కోఆర్డినేటర్లు తదితరులు హాజరయ్యారు.



# విద్యుత్‌ఘాతంతో ఇల్లు దగ్ధం

### సుమారు 30 లక్షల రూపాయలు వస్తువులు అగ్నికి ఆహుతి...



**కోదాడ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధమైన సంఘటన పట్టణంలోని సాయినగర్ లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన తొగరు సైదయ్య సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ కంపెనీలో మేనేజర్ గా పని చేస్తు న్నారు. ఇటీవల అయ్యప్ప మాల ధరించి మండల దినములు పూర్తి అవ్వడం తో గురువారం సూర్యాపేటలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని శబరి వెళ్లడం కోసం కుటుంబ సమేతంగా సూర్యాపేట వెళ్లారు. వారి నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగి పొగలు బయటకు రావడంతో స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి, పోలీసులకి, ఇంటి యజమానులకు సమాచారం అందించారు. అప్పటికే ఇంట్లో ఉన్న టీవీ, ఫ్రిడ్జ్, సీలింగ్, తలుపులు, కిటికీలు, సోఫాలు, మంచాలు, ఏసీ తో పాటు అనేక విలువైన సామాగ్రి కాలి పోయి నాయి. సంఘటన స్థలానికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పే లోపు మొత్తం సామాగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. హుటాహుటిన వచ్చిన సైదయ్య ఆయన కుటుంబ సభ్యులు తమ ఇంటి పరిస్థితి చూసి బోరన విలపించారు. సుమారు 30 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.

## ఇందిరాపార్క్ ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని విజయం విజయవంతం చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 12:*

పెండింగ్ లో ఉన్న 4 డిఏలు,శిలిది పెండింగ్ బకాయిలు చెల్లించాలని హైదరాబాదులో ఈనెల 17వ తేదీన టి పి యు ఎస్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం హలియ మండల అధ్యక్షులు రేణికుంట్ల రాజశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం హాలియాలో ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగులో వున్న ప్రతి ఒక్క డి ఎ, పిఆర్ సి, మెడికల్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ ధర్నాలో మండలంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర బాధ్యులు గుర్రం ప్రభాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం సత్యనారాయణ రెడ్డి, చలమారెడ్డి గూడెం కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ప్రకాష్ , మండల బాధ్యులు అక్కయ్య బాబు, సుధాకర్ రెడ్డి,పుష్పలత ఉపాధ్యా యులు జితేందర్ రెడ్డి, యాదయ్య, హరివర్ధన్, నరేష్, కృపాకర్ రెడ్డి,లలిత్ మోహన్,నాగయ్య, సరిత, మమత, నిర్మలాదేవి, వినోద,అ ఖిల,వసంత, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 12:*

నేడు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 33 కెవి ఏఈ హెచ్ టి సబ్ స్టేషన్ నందు మెయిన్టెనెన్స్ కారణంగా హాలియా, యాచారం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని హాలియా ఏఈ ధనరాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ, గృహ, వాణిజ్య వినియోగదారులు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

## డి.ఎ.వి ఉన్నత పాఠశాల, పైలాన్ నాగార్జున సాగర్ నందు ఇంటిగ్రేటెడ్ ఎగ్జిబిషన్



*ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ 12*

ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా తెలంగాణ జెన్ కో యస్ .ఈ బి. రామకృష్ణారెడ్డి విచ్చేశారు సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలతో పాటుగా తెలుగు సాంస్క ృతిక ప్రదర్శన, హిందీ భాషా ప్రదర్శన, గణితానికి సంబంధించిన రకరకాల మోడల్స్, ఆంగ్ల భాషకు సంబంధించిన వ్యాకరణ విశేషాల ప్రదర్శన, సాంఘిక శాస్త్రానికి అనుగుణమై వాటర్ ప్యూరిఫికేషన్, భూకంప లేఖిని మొదలగునవి ప్రదర్శించడం జరిగింది. అద్భుతమైన ప్రతిభను చూపించిన విద్యార్థులను టీఎస్ జెన్కో సివిల్ యస్ఈ రామకృష్ణ రెడ్డి,డి.ఏ.వి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు.పివాసుదేవ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు

## మహిళ ఆదృశ్యం

**నిడమనూరు డిసెంబర్12 ప్రభాతవార్త** నిడమనూరు మండలంలోని ఊట్కూరు గ్రామంలో పై ఫోటో గల వ్యక్తి జెర్రిపోతుల ఝాన్సీ జూ/0 నరసింహ వయసు 28 సంవత్సరాలు వృత్తి వ్యవసాయము ళి/0 ఊట్కూరు గ్రామంలో కనిపించుటలేదు. ఇటీవల పత్తి పంటను పీకే విషయంలో భార్య భర్తల కి చిన్నపాటి గొడవలు అయినాయి. తేది 712 2024నాడు శనివారం రోజున తన భర్త నరసింహ కూలి పనికి వెళ్లగా అదే రోజు సాయంత్రం నాలుగు గంటల సమయంలో జెర్రిపోతుల ఝాన్సీ చిన్న కూతురు జెర్రిపోతుల శ్రీజ వయసు 7 సంవత్సరాలుని తీసుకొని ఐకెపి సెంటర్ కి వెళ్తున్నా పక్కింటి వాళ్లకి చెప్పు వెళ్లి తిరిగి రాకపోవడంతో తన ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ రావడంతో ఇన్ని రోజులు మన గురించి వెతికిన దొరకకపోవడంతో ఈరోజు తన భర్త చేరిపోతుల నరసింహ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపాల్ రావు తెలపడం జరిగింది

## గ్రామపంచాయతీ పోలింగ్ స్టేషన్ లపై అఖిలపక్ష పార్టీలపై మండల సమావేశం

*నిడమనూరు డిసెంబర్12 ప్రభాతవార్త*



నిడమనూరు లోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో గుర్రం వెంకటేశం ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ నిబంధ నల ప్రకారం అన్ని పార్టీల( అఖిలపక్ష పార్టీల) సమావేశం నిర్వ హించటం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామ పంచా యతీల పోలింగ్ స్టేషన్ లపై మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి బి. ఆర్. స్, పార్టీ ఆ ధ్యక్షులు, తాటి సత్యపాల్, సి. పి. ఎం. పార్టీ అధ్యక్షులు కొండేటి శ్రీను, కోటేష్, బి. జె. పి, బి. స్. పి, టీ. డి. పి. అన్ని పార్టీ లతో, సూపర్ డెంట్ భువనగిరి రమేష్, సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం. కప్. మండల స్థాయి క్రీడలు ప్రారంభం

*నిడమనూరు డిసెంబర్12 ప్రభాతవార్త*



నిడమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ఎంపీడీవో గుర్రం వెంకటేశం మరియు ఎస్సై గోపాల్ రావు క్రీడలను ప్రారంభించారు. మండలం లోని వివిధ పాఠశాలలోని క్రీడాకారులు వచ్చి క్రీడలలో తన ప్రతిభను కనబరిచారు కబడ్డీ, కోకో, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 12 మందిని, ఖో, ఖో, 15 మంది ని, వాలీబాల్ 12 యువతి యువకులను ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయిలో పంపించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ఎంఈఓ లావూరి వెంకన్న, ప్రధానోపాధ్యాయులు గౌతమ్,మోడల్ స్కూల్ నిర్మల, పీడీలు, లచ్చయ్య, వరప్రసాద్, నాగమణి, షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉద్యోగం కోసం వెళ్లిన యువతి ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు

*చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామానికి చెందిన గంగదేవి కావ్య(18) ఈ నెల 8న ఇంటి నుంచి ఉద్యోగం కోసం హైద్రాబాద్‌కు బయలుదేరి వెళ్లిందని, అదే రోజు నుంచి నేటి వరకు ఆమె ఆచూకీ లభించలేదని ఆరోపిస్తూ ఆమె తల్లి గంగదేవి లక్ష్మీ గురువారం పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ చిన్న కుమార్తె కావ్య ఉప్పల్‌లో ఎంపిహెచ్‌డబ్ల్యూ కోర్సు పూర్తి చేసిందని, ఉద్యోగం కోసం హైద్రాబాద్‌కు వెళ్లిన ఆమెకు ఫోన్ చేసినా పనిచేయడం లేదన్నారు. ఈ విషయంపై సమీప బంధువుల ఇండ్లల్లో సైతం వెతికినా ఆచూకీ లభించలేదని, ఇంటి నుంచి వెళ్లిన సమయంలో వైట్ కలర్ డ్రెస్ వేసుకుందని, పెయిర్ కలర్, ఎత్తు 4 అడుగులు ఉంటుందన్నారు. ఈ మేరకు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ సూచన మేరకు ఎస్ఐ ఎం.లక్ష్మయ్య కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 2.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం సీజ్

*నేరేడుచర్ల, డిసెంబర్ 12ప్రభాతవార్త :*

నేరేడుచర్ల మండలం పులగంబండ తండా నుండి అక్రమంగా తరలిస్తున్న 2.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్ఐ రవిందర్ గురువారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్ల మండలం కమ్మంపాడు గ్రామానికి చెందిన కాంద్రకొండ శాంతమ్మ పలువురు నుంచి పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి అశోక్ లీలాండ్ వాహనంలో తరలిస్తుండగ ఈనెల 11న సమాచారం మేరకు దాడులు నిర్వహించగా పులగంబండ తండా గ్రామ శివారులో వాహన డైవర్ షేక్. నాగుల్ మీర, వేముల నాగరాజులు నాలుగు సంచుల్లో సుమారు 2.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను తరలిస్తూ పట్టుబడి నట్లు తెలిపారు. ఈమేరకు బియ్యంను స్వాధీనం చేసుకోని వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు ముగ్గురిపైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వెంకటాపురంలో బలవన్మరణం

*చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

ప్రేమించిన యువతితో మనస్పర్థలు రావటంతో మనస్థాపానికి గురయిన ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడినట్లు చిట్యాల ఎస్ఐ ఎన్. ధర్మా గురువారం తెలిపారు. చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని ఆరవ వార్డు వెంకటాపురంకు చెందిన చిర్రబోయిన మహేష్(26) ఇంటర్ వరకు పూర్తి చేసి తండ్రి మల్లయ్యతో కలిసి వ్యవసాయ పనులు చేసుకుంటు ఉండేవాడు. కాగా మహేష్ అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించి రెండు నెలల క్రేతం వివాహం చేసుకున్నాడు. ఆనంతరం వారిద్దరి మద్య గత కొద్ది రోజులకే మనస్పర్థలు రావటంతో ఈ నెల 11వ తేదిన పెద్ద మనుషుల సమక్షంలో విడిపోయి ఎవరింట్లో వారు ఉంటున్నారు. కాగా తీవ్ర మనస్థాపానికి గురయిన మహేష్ గురువారం ఉదయం తన ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ప్యాన్కు ఉరి వేసుకున్నాడు. దీంతో గుర్తించిన చుట్టప్రక్కల వారు అతన్ని నార్కట్పల్లి కామినేని, ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టార్టంకు తరలించారు. మృతుడి తండ్రి మల్లయ్య ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నరసింహారావు మృతి బాధాకరం

**మునగాల డిసెంబర్ 12 ప్రభాతవార్త** మునగాల మండల పరిధిలోని గణపవరం మాజీ సర్పంచ్ విజయ లక్ష్మి భర్త నరసింహారావు అకాల మరణం బాధాకరం అని కొక్కిరేణి శి.తి.ది.ళీ మాజీ చైర్మ న్ మేదం మెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహారావు వీఆర్వోగా హోదాల్లో పని చేసిన సందర్భంలో అందరికీ అందుబాటు ఉండి పనిచేసే ప్రజలకు సేవలు అందించారన్నారు. గణపవరం సర్పంచిగా చేసిన భార్య కు సహకరిస్తూ మండలంలో ఉత్తమ గ్రామపంచాయతీగా పేరు తెచ్చినటువంటి ఘనత వారికే దక్కిందన్నారు . భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపని తెలిపారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాజ్యసభ సభ్యులు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త** పట్టణ కేంద్రానికి చెందిన యాదవ సంఘం నాయకులు మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్ కుమారులకు గురు వారం ఏర్పాటు చేసిన నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ హాజరయి చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సిలివేరు గిరి, దోసపాటి ప్రసాద్, అమరవాది రాములు మట్టిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యానికి ప్రాధాన్యత

**కోదాడ, డిసెంబర్ 12, (ప్రభాతవార్త):**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ వైద్యశాలలను వైద్య సేవలను ప్రజలకు దగ్గరగా అందజేసేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు గురువారం పట్టణంలో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలకు మంజూరు కాబడిన 108 అంబులెన్స్లను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వైద్య రంగాలకు అధిక ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు ప్రభుత్వం మెడికల్ కళాశాలలు, 100 పడకల వైద్యశాలలు, సిటీ స్కాన్ వంటి అధునాతన పరికరాలు తదితరాలకు సంబంధించి ప్రాముఖ్యతనిస్తూ వైద్య రంగాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు ప్రజలందరూ ప్రభుత్వ వైద్యశాలలో అందించే సేవలను వినియోగించు కోవాలన్నారు ప్రైవేట్ వైద్యశాలకు వెళ్లి ధనాన్ని వృధా చేసుకోవద్దని ఆయన సూచించారు కోదాడ నియోజకవర్గానికి రెండు అంబులెన్స్లు హుజూర్నగర్ నియోజకవర్గానికి రెండు అంబులెన్స్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు ఈ



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు , టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,, ఆర్డీవో సూర్యనారాయణ, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్ దేగ శ్రీధర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ జాబితాపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

**మునగాల డిసెంబర్ 12 (ప్రభాతవార్త**
మునగాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ జాబితా పై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయ్యాలు మాట్లాడుతూ మునగాల మండలం 22 గ్రామ పంచాయతీల రెండవ గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2024 ,పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రతిపాదనలపై షెడ్యూలు నోటిఫికేషన్ జారీ చేసిన మండల స్థాయి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష కార్యదర్శులతో చర్చించారు. స్వల్ప సవరణలతో అట్టి ముసాయిదా పోలింగ్ కేంద్రాల విషయాలు తెలియజేయగా అఖిలపక్షము ఏకగ్రీవంగా సంతృప్తి వ్యక్తపరిచినట్లు చెప్పారు. ఈసమావేశంలో



కాంగ్రెస్ మండల పార్టీ కార్యదర్శి జయపాల్ రెడ్డి గారు దిశిలీ పార్టీ అధ్యక్షులు బుర్రి శ్రీరాములు , దిశి చిల్లంచర్ల ప్రభాకర్ , తీరిశి మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ఎలక.నరేందర్ రెడ్డి ఉప్పుల.జానకి రెడ్డి సామాజిక కార్యకర్త గంధం సైదులు లీశిటి దారా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



కోదాడ వార్త

## సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

**కోదాడ, డిసెంబర్ 12,(ప్రభాతవార్త):**



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి నుండి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించబడుతున్న నేపధ్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గురువారం పట్టణంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు వివిధ వార్డులలో సర్వేను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఖచ్చితమైన లబ్ధిదారులను గుర్తించే విధంగా సర్వే చేయాలని సూచించారు రాజకీయాలకు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా ఉండేటట్లు లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసిల్దార్ వాజిద్, సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**నడిగూడెం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త.**



నడిగూడెం మండల పరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట తండాలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు గురువారం చేసారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ నర్స్ కేజియా మాట్లాడుతూ జ్వరం, రెండు వారల మించి దగ్గు, ఆకలి మందగించడం, బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలున్నట్లయితే వెంటనే తెమడ పరీక్ష చేయించు కోవాలని, దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు, తీశి, షుగర్ వున్న వాళ్ళు, తరచూ అనారోగ్యానికి గురి అయ్యేవాళ్ళు ఈ పరీక్షలు చేయించు కోవాలన్నారు. క్షయ వ్యాధికి పూర్తి కాలం మందులు వాడితే పూర్తిగా నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ కేజియా, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, సెకండ్ ఎఎన్ఎం జ్యోతి, ఆశాలు మంజుల,అరుణ, యాదమ్మ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలి

**నడిగూడెం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త.**
గ్రామపంచాయతీ లలో పనిచేసే పారిశుధ్య కార్మికుల వేతనాలను పెంచాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఆందోళన లుచేపట్టినప్పటికీ ప్రభుత్వము స్పందించకపోవడం శోచనీయమన్నారు. నెలకు 8500 రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ సరిపోక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. నెలకు 25000 రూపాయలు ఇవ్వాలన్నారు. నెలవారీగా వేతనాలను చెల్లించడం లేదన్నారు. గ్రామాల్లో ఎన్నో విధులను నిర్వహిస్తూ తక్కువ వేతనాలతో ఇబ్బందుల గురవుతున్నారన్నారు. పారిశుధ్య కార్మికుల సంఖ్యను గ్రామాల్లో పెంచి పనులు తొందరగా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేతనాలను పెంచి ఇబ్బందులను తీర్చాలన్నారు.

## ప్రభుత్వ స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయవద్దంటూ వినతి

**కోదాడ , డిసెంబర్ 12, (ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామ మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి పాలకి అర్జున్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలంలో సన్నాహాలు చేస్తున్నందున అధికారులు కలగజేసుకొని విగ్రహ ఏర్పాటును నిలిపివేయాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో విగ్రహాలు పెట్టడం ద్వారా మరి కొంతమంది వేరే విగ్రహాలను పెడతామంటూ వర్గ పోరు తయారై లేనిపోని అల్లర్లు జరిగి ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఘర్షణలకు దారి తీసే అవకాశం ఉన్నందున అధికారులు కలగజేసుకొని ప్రభుత్వ స్థలంలో విగ్రహాన్ని పెట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు స్థలంలో పెట్టుకుంటే ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉండదని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముత్తవరపు రవి, చౌడం వెంకటరామయ్య, పత్తిపాక శ్రీను,చావల రాముడు, శీలం వెంకన్న, పిట్టల సైదులు,ముండ్ర సురేష్, శీలం వెంకన్న,బండ్ల యాదయ్య, ముండ్ర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 30వేలు విరాళం

**నడిగూడెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త.** స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవా లయానికి అను సంధానంగా నిర్మిస్తున్న కల్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన గుండు రమేష్ మౌలిక 10,116 రూపాయలు గురు వారం విరాళంగా అంద జేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం సభ్యులు వెంకన్న దయాకర్



వందనపు సూర్య ప్రకాష్ రావు తెలిపారు. అదేవిధంగా నడిగూడెంకు చెందిన గుండు గోపయ్య, సీతమ్మ లు 10,116 రూపాయలు, గుండు చిన్న లింగరాజు , రామ్ బాయ్ లు 10,116 రూపాయలు విరాళంగా అందజేశారని తెలిపారు. కళ్యాణ మండప నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నందున దాతలు ముందుకు వచ్చి సహకరించాలన్నారు. దాతలను అభినందించారు.

## రాజీ మార్గమే రాజమార్గం

**మునగాల డిసెంబర్ 12 (ప్రభాతవార్త**



రాజీ మార్గమే రాజమార్గమని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న కేసులను ఈ నెల 14న లోకాల దత్ లో పరిష్క రింపకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని పలు కేసుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకొని రాజీతో కేసుల నుండి వైదొలగాలన్నారు. ప్రతి ఒక్కరూ కక్షలు కారపాన్యాలకు పోకుండా రాజీమార్గంతో సమాజంలో ప్రశాంత జీవన విధానాన్ని గడపాలన్నారు. గతంలో క్షణిక వేశంతో చేసిన తప్పులు సరిదిద్దే మార్గాన్ని ఈనెల 14న కల్పించిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సినీ నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి

**మునగాల డిసెంబర్ 12 ప్రభాతవార్త** సినీ నటుడు మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల కవరేజీ కోసం వెళ్ళిన మీడియా ప్రతినిధులపై అకారణంగా దాడి చేసి గాయపరిచి నోటికొచ్చినట్లు అసభ్యకరంగా మాట్లాడిన మీడియాను దూషించిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .రెండు రోజులు గడుస్తున్నా. కనీసం క్షమాపణ చెప్పక పోవడం బాధాకరమని. రాజకీయ విద్యారంగంతో పాటు సినీ పరిశ్రమ లోఒక బాధ్యత గల వ్యక్తి ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని అన్నారు.

## ఎరువుల కొరత లేకుండా చూడాలి

**నడిగూడెం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త.**
యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమైనందున ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ అన్నారు. ఎరువుల ధరలు పెరగడంతో రైతులపై మోయలేని భారం పడుతుందన్నారు. ఇప్పటికే వానాకాలం ధాన్యానికి గిట్టుబాటు ధర లభించక నష్టపోయారన్నారు. ధాన్యానికి తేమశాతం లింకు పెట్టడంతో రైతులు మధ్య ద లారీలకు, మిల్లర్లకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ పనులు ఊపందుకున్న నేపథ్యంలో విత్తనాలు ఎరువులు కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు.

## సేవంత్ డే పాఠశాలలో 2024 సిఎం కప్ పోటీలకు ఎంపికలు

### ఎంపిడివో తిరుమల స్వామి




**మాడుగులపల్లి ,డిసెంబర్ 12 ప్రభాత వార్త :** మాడుగులపల్లి మండలంలోని సేవంత్ డే పాఠశాలలలో సిఎం కప్ 2024 కు డిసెంబర్ 13 న ఖో ఖో, వాలీ బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలకు,ఎంపికలు జరుగుతున్నట్లు, మండలం లోని అన్ని పాఠశాలల నుంచి ఉత్సాహవంతులైన, విద్యార్థులను ఈ ఎంపిక పోటీలలో పాల్గొనుటకు, ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులను ప్రోత్సహించవలిసిందిగా ఇక్కడ ఎంపికైన విద్యార్థులను, జిల్లాస్థాయి పోటీలలో తలపడనున్నట్లు మాడుగులపల్లి ఎంపిడివో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకు తెలిపారు, ఈ కార్యక్రమంలో, కన్నెకల్ హెచనంఎ, ఎంఈవో ఓ వెంకటమ్మ, పిఈటీలు మొదలగు వారు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని నిరాహార దీక్ష

### దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్సీ



**భువనగిరి రూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త :** భువనగిరి పట్టణంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు గురువారం జేఏసీగివీ చైర్మన్ జి. సదానందం శాడ్, పూర్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పూల రవీందర్ లు తమ సంఘీభావం తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో నియమితులైన సమగ్ర శిక్ష బోధన, బోధనేతర ఉద్యోగులు గత 15 సం లుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారని, ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్న సమగ, గిష్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేశారని మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రం గ్యులరైజ్ చేయడం లేదని, వారి న్యాయమైన డిమాండ్లను పరిశీలించి వెంటనే క్రమమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీగిగీ జిల్లా శాఖ అధ్యక్షులు కల్లూరి రమేశ్ పాల్గొని కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్న పాండు,తిరుపతి లకు సంఘీభావాన్ని ప్రకటించారు.

## అర్చక శిరోమణిరత్న అవార్డును అందుకున్న అర్చకులు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*




మండలంలోని మాంద్ర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు డా॥ఉత్తరపల్లి నరసింహాచార్యులు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధానార్చకులు టాప్ రంగాచార్యుల చేతుల మీదుగా అర్చకత్వంలో అర్చక శిరోమణిరత్న మరియు జ్యోతిష్యంలో జ్యోతిష్య బ్రహ్మ అవార్డులను అందుకున్నారు.గీతా జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో ఆధ్వర్యంలో నిర్వహించిన అర్చకత్వం, వాస్తు జ్యోతిష్యంలో సేవా , కృషి వివిధ రంగాలలో కృషి చేసిన వారికి జ్యోతిష్యంలొ నిర్వహించిన పరీక్షలో అర్హతను బట్టి అవార్డులను పంపిణీ చేశారు.గురువరాం టిటిడి మహతి ఆడిటోరియంలో ఈ అవార్డులను అందించారు.కార్యక్రమంలో అవార్డు సెమినార్ కార్యక్రమ నిర్వాహకులు సి.నరసింహ స్వామి, టాప్ నారాయణ చార్యులు, శుక్రాచార్య యునివర్సిటి సిఓ గోపీనాధ్అరున్ మహేష్, ఎస్.రమణారావు, కె.కృష్ణమూర్తి, నిత్యానంద పిఠాధిపతి కేశవరావు స్వామి, రమణాచారి, కొత్తపేట నర్సింహ్మాచార్యులు, నవీన్ శర్మ, అర్చకులు , పురోహితులు, జ్యోతిష పండితులు, సిద్ధాంతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :*

బీజేపీ పార్టీ అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆపార్టీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ గౌడ్, ఎన్నికల ఇంచార్జ్ పీక వెంకన్న అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో బీజేపీ బూత్ కమిటీల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈసమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వీరి సమక్షంలో నూతన బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. 91వ బూత్ అధ్యక్షుడిగా జన్నపాల రాంబాబు, 92వ బూత్ అధ్యక్షుడిగా జనగాం స్వామి, 93వ బూత్ అధ్యక్షుడిగా కొయ్యాటి సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులకు వారికి నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన లింగస్వామి, ఉయ్యాల లింగస్వామి, సాగర్ల వెంకటేశ్వర్ యాదవ్, పాలకూర వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవారికి సొంత ఇంట ఇకలను నెరవేర్చడానికి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా మండలంలోని 29 గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వే పారదర్శకంగా కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ఎంపిడిఓ ఉమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష నాయకుల అవ గాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇళ్ళ లబ్ధిదారుల ఎంపికలో భాగంగా 29 గ్రామాలలో మొత్తం 12,862 లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి సర్వే నిర్వహించి యాప్‌లో నమోదు చేస్తామని , ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సర్వే నిర్వహిస్తామని తెలిపారు.75 గజాల స్థలం ఉన్నవారికి లేని వారికి కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ళ సర్వే , లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం మండల ఓటర్ల వివరాలు తెలుపుతూ స్థానిక ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో భాగంగా మండలంలోని 262 పోలింగ్ స్టేషన్లు, వార్డులు,43540 ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు.21407 పురుషులు, మహిళలు, 22132 , ఒకరు ట్రాన్స్ జెండర్ నమోదు చేసుకున్నారని తెలిపారు.కార్యక్రమంలో ఎంపిఓ సుధాకర్, చెరుకు పెద్దులు, కే.శంకర్, చెరుకుపల్లి రామలింగం, చింతపల్లి బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



## యాదయ్యను పరామర్శించిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*



మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన చల్లా యాదయ్య మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె మృతి పట్ల స్థానిక మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ వయస్సు 65కు పెంచాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*



విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకుల పదవి విరమణ వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచాలని మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం అధ్యాపకులు రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవికి వినతి పత్రం సమర్పించారు.విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల కొరత కారణంగా పరిశోనల్లో స్థబ్ధత నెలకొన్న దృష్ట్యా పెంపు నాణ్యమైన విద్యను పరిశోధనలను అందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు.కార్యక్రమంలో డా॥మాధురి, డా॥సబనా హెరాల్డ్, డా॥శివరాం, డా॥తిరుమల, డా॥సంధ్యారాణి, డా॥శ్వేత, డా॥జయంతి, డా॥కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో నేరడ విద్యార్థిని ప్రతిభ

*చిట్యాల రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థిని పాలకూరి అభినయశ్రీ సదిష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చింది. బుధవారం సూర్యాపేట ఆర్కేఎల్కే బీఈడీ కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో పౌండేషన్ నిర్వహాకులు ఆమెకు మెడల్స్ తోపాటు జ్ఞాపికను బహుకరించి అభినందించినట్లు గురువారం ఆపాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు దాసరి శ్రీరాములు తెలిపారు. అంతేకాకుండా గత మూడేళ్ళుగా సదీష పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో నేరడ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకుగాను నేరడ జెడ్పీహెచ్ఎస్ జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతిభ కనబర్చిన అభినయశ్రీకి కార్పొరేట్ స్థాయి కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను ఉచిత బోధనను సదీష పౌండేషన్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

## నర్సింహ్మారెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న చిరుమర్తి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త** మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన నర్ర వెంకటనరసింహ్మారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.గురువారం ఆయన అంతిమ యాత్రలో పాల్గొని ఆయన మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం కల్పించారు.



# క్రీడాకారులను పోత్సహించేందుకే సిఎం కప్

...దొంతం అలివేలు సంజీవరెడ్డి

**చింతపల్లి,డిసెంబర్12,ప్రభాతవార్త:**



క్రీడాకారులను పోత్సహించేందుకే సిఎం కప్ క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మైదానంలో గురువారం మండల సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈ ఆటల పోటీలను మండలంలోని ప్రతి పాఠశాలనుండి వచ్చిన విద్యార్థులకు పోటీలను నిర్వహించి గెలిచినవారిని జిల్లా స్థాయిలో జరగబోయే పోటీలు ఖోఖో , కబడ్డీ,వాలీబాల్,,అథ్లెటిక్స్, తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు ,ఆటల పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరుడ అంజయ్య, ఎంపిడివో సుజాత,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, పిడిలు చంద్రయ్య, తస్లీమ్, మాజి ఎంపిటిసి సదానందం,వివిద పాఠశాలల పిడిలు,పిఈటిలు,ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**మునుగోడు,డిసెంబర్12,ప్రభాతవార్త:**



మునుగోడు మండలంలోని ఇప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో నారగోని వెంక టయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు అయిన 19000 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం ఓబిసి జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ లబ్దిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉడుగుండ్ల సైదులు,పుల్కారం నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ 100 వసంతాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలి

**కొండ మల్లె పల్లి ప్రభాత వార్త డిసెంబర్ 12**



సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చెన్నారం లో సీపీఐ గ్రామ శాఖ సమావేశం గ్రామ శాఖ కార్యదర్శి అడుపుల సత్యనారాయణ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామన సీపీఐ సభ్యత్వాల నమోదును ముమ్మరం చేయాలన్నారు. ప్రభుత్వం త్వరతగతిన ఎస్ ఎల్ బి సి, పెండ్లిపాకుల ప్రాజెక్ట్ , కిష్టరాయినిపల్లి ప్రాజెక్ట్ పనులను చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మోడీ ప్రభుత్వం కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. లేబర్ కోడ్ లను 4 కుదించి కార్మికుల స్వేచ్ఛను హరించిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. మోడీ కి అదాని పై ఉన్న ప్రేమ నిరుపేదలపై లేదన్నారు. డిసెంబర్ 30 న జరిగే బహిరంగ సభకు సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి,మండల కౌన్సిల్ మెంబర్ కల్లు చరణ్ రెడ్డి, వీరస్వామి ,ఇద్దయ్య, పరిపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి

**చండూరు రూరల్,డిసెంబర్12,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కొండాపురం మాజి సర్పంచ్ పుష్పమ్మ భర్త గాదె సత్తయ్య గురువారం గుండెపోటుతో మరణించారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారము మాట్లాడుతూ ఆయన పార్టీకి చేసిన సేవలు కొనియాడుతూ ,సత్తయ్య మృతి కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటన్నారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

...ఎంపిడివో సుజాత

**చింతపల్లి,డిసెంబర్12,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల సాధారణ ఎన్నికల పోలింగ్ స్టేషన్‌లపై అభ్యంతరాలకు సూచనలపై రాజకీయ పార్టీ నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో సుజాత మాట్లాడుతూ త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు వివిద పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో 33 గ్రామ పంచాయతీలకుగాను 270 పోలింగ్ స్టేషన్‌లు, 41726 ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న రాతపూర్వకంగా తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్, అధికారులు పాల్గొన్నారు.

## కాచారంలో అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వాముల ఇరుముడి, అన్నదాన కార్యక్రమం

**దేవరకొండ, (ప్రభాతవార్త, డిసెంబర్ 12:**



మండలంలోని కాచారం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వాములు 41 రోజులు కఠోరమైన దీక్షను చేసి గురువారం ఘనంగా ఇరుముడి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో ఆంజనేయ స్వామి మాల వేసిన స్వాములు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, బంధువులు పెద్ద ఎత్తున తరలి రావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. స్వాములు కుటుంబ సభ్యుల సమక్షంలో ఇరుముడి కట్టుకొని మద్దిమడుగు అంజనేయ స్వామికి సమర్పించడానికి సాయంత్రం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు దశరథ, మల్లయ్య, గణేష్, మల్లేష్ , త్రిశులం స్వాములు మల్లేష్, శ్రీను, జంగయ్య, అనిల్ , ఆంజనేయులు, కత్తి స్వామి మహేష్, కన్నె స్వాములు జంగయ్య, అనిల్, నరేష్, వెంకటేష్, చరణ్, శివ, పాండు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా గుండు పరమేష్ గౌడ్

**కట్టంగూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరిల వీరాభిమాని, మండల కేంద్రానికి చెందిన గుండు పరమేష్ గౌడ్ ను నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమిస్తూ మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా గుండు పరమేష్ గౌడ్ మొదటి నుంచి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరిల అణుంగు శిష్యుడిగా ఉంటూ వారి వెంటే పయనించారు. కాగా పరమేష్ గౌడ్ కట్టంగూర్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ గా పనిచేశారు. ఈ సందర్భంగా గుండు పరమేష్ గౌడ్ మాట్లాడుతూ తనను నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీగా డైరెక్టర్ గా నియమించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారికి, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పరమేశ్వర్ గౌడ్ వెల్లడించారు. గుండు పరమేష్ గౌడ్ నియామకం పై పలువురు ఆయన అభినందించారు. అదేవిధంగా మండలంలోని పరడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పుట్ట నరసింహారెడ్డిని పామన్ గుండ్ల గ్రామానికి చెందిన బండారు కృష్ణయ్యను మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గాని నియమించారు.

## మద్దెల సత్యమ్మ మృతికి పలువురి సంతాపం

**కట్టంగూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన పట్టణ కాంగ్రెస్ నాయకుడు మద్దెల వెంకన్న గౌడ్ తల్లి మద్దెల సత్తమ్మ గురువారం ఉదయం మృతి చెందారు. ఆమె మృతదేహానికి పలువురు నాయకులు, స్థానికులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ జెడ్పి టిసిలు మాద యాదగిరి, సుక్కరబోయిన నరసింహ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, వివిధ పార్టీల నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, గద్దపాటి దానయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, అంతటి శ్రీనివాస్, కొంపెల్లి యాదయ్య గౌడ్, ముక్కామల శేఖర్, అంతటి గోపాల్ గౌడ్, ఐతగోని సైదులు గౌడ్, చిత్తలూరు జానకి రాములు, బత్తిని నరసింహ గౌడ్, కైతపురం సైదులు, మద్దెల గణేష్, శంకర్ తదితరులు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ గా నర్ర వినోద మోహన్ రెడ్డి

*. చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమాకమాన్ని గురువారం మార్కెటింగ్ శాఖ అధికారులు ప్రకటించారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా వినోదమోహన్ రెడ్డి చైర్పర్సన్ గా, నార్కట్పల్లికి చెందిన ఐతరాజు యాదయ్య వైస్ చైర్మన్గా, డైరెక్టర్లుగా చిట్యాల మండలంలోని చిట్యాల మున్సిపాలిటికి చెందిన రెముడాల యాదయ్య, బూరుగు క్రిష్ణయ్య, గజ్జెల భాస్కర్, షేక్ కరీం సాబ్, ఉరుమడ్ల గ్రామానికి చెందిన కోనేటి యాదగిరి, నేరడ గ్రామానికి చెందిన దుబ్బాక అరుణ వెంకట్రెడ్డి, ఎలికట్టె గ్రామానికి చెందిన కొండ ఎలయ్య పనిపాకల గ్రామానికి చెందిన లెంకల విజయేందర్ రెడ్డి, నార్కట్పల్లి మండలంలోని గోపాలయపల్లి గ్రామానికి చెందిన దారా యాదయ్య, బెండల్ పహాడ్ గ్రామానికి చెందిన తొడుజు వీరయ్య, తోండ్లాయి గ్రామానికి చెందిన బింగి కొండయ్య, ఔరవాణి గ్రామానికి చెందిన నీరుడు రాంరెడ్డిలు ఎన్నికయ్యారు. వీరితో పాటుగా చిట్యాల పీఏసీఎస్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి, వ్యవసాయ శాఖ ఏడీలు డైరెక్టర్లు నియమితులయ్యారు. వీరి పదవికాలం రెండేళ్ళ పాటు కొనసాగనుంది. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్గా



నియమాకయిన నర్రా వినోద మోహన్ రెడ్డి గురువారం నకిరేకల్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెకు స్వీట్స్ తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, చిట్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

### సీఎం కప్ క్రీడా పోటీలలో విజేతలకు బహుమతుల అందజేత

### మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్



**చిట్యాల రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని చిట్యాల మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్ అన్నారు. తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో విజేతలకు ఆయన గురువారం బహుమతులను ప్రధానం చేశారు. బాలుర విభాగం కబడ్డీ పోటీలలో వెలిమినేడు జెడ్పీహెచ్ఎస్ జట్టు ప్రథమ బహుమతి, గుండ్రాంపల్లి జెడ్పీహెచ్ఎస్ జట్టు ద్వితీయ బహుమతి, వాలీబాల్ పోటీలలో వెలిమినేడు జెడ్పీహెచ్ఎస్ జట్టు ప్రథమ బహుమతి, వనిపాకల జెడ్పీహెచ్ఎస్ జట్టు ద్వితీయ బహుమతి, ఖోఖో క్రీడలో పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్ ప్రథమ బహుమతి, చిన్నకాపర్తి జెడ్పీహెచ్ఎస్ జట్టు ద్వితీయ బహుమతులు పొందారు. బాలికల విభాగంలో కబడ్డి పోటీలలో గుండ్రాంపల్లి జెడ్పీహెచ్ఎస్ జట్టు ప్రథమ బహుమతి, పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్ జట్టు ద్వితీయ బహుమతి, ఖోఖో పోటీలలో పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్ జట్టు ప్రథమ బహుమతి, గుండ్రాంపల్లి జెడ్పీహెచ్ఎస్ జట్టు ద్వితీయ బహుమతులు పొందారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. క్రీడాకారులకు ఉద్యోగావకాశాల్లో రిజర్వేషన్ ఉంటుందన్నారు. గ్రామీణ క్రీడాకారులు ప్రతిభ కనబర్చి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లుఖేందర్ రెడ్డి, పీఈటీలు బ్రహ్మయ్య, శ్రీదేవి, వెంకటరమణ, జానకి, అబ్దుల్ గఫార్, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే

*నార్కట్పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర ఆయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన 23వ మహామండల పూజా కార్యక్రమాలలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గాన కోకిల రమణ గురుస్వాములు, ఆలయ చైర్మన్ బెలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంకాలం పదునెట్టాంబడి, పుష్ప అభిషేకములు, పవళింపు సేవ తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ ఇంతమంది స్వాములు ఆలయంలో నిమయ నిష్ఠలతో పూజాది కార యృరకమాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,



బండ సాగర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, వడ్డెగోని నర్సింహ్మ, భరత్, సత్యనారాయణ, దూదిమెట్ల వెంకన్న స్రవంతి, జాల సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధికి శాస్త్రీయమైన

### పరిశోధనలు ఎంతో అవసరం

*నార్కట్పల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

భారతదేశ సమగ్ర అభివృద్ధికి సామాజిక స్థితిగతులపై అవగాహన స్పృహ శాస్త్రీయమైన పరిశోదనలు అవసరమని మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. గురువారం ఎంజియు మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో యువ అధ్యాపకులు మరియు పరిశోధకులకు రిసర్చ్ మెథడాలజిపై నిర్వహించనున్న పది రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అత్యదిక జనాభా వైవిధ్య భరితమైన దేశ స్థితిగతుల అనుసారం పరిశోధనలు సైతం అప స్థాయిలో జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాలమాన పరిస్థితుల్లో ఎదురవుతున్న అనేక సవాళ్ళను సమర్థవంతంగా పరిష్కార మార్గాలను చూపాల్సిన బాధ్యత ఉన్నత విద్యాలయాలపై ఉందన్నారు. దేశ నలుమూలలనుండి అధ్యాపకులను పరిశోధకులను భాగస్వాములను చేయడంతో పాటు నిష్ణాతులైన ఉపన్యాసకులను ఆహ్వానించడం విశ్వవిద్యాలయానికి ఒక శుభ పరిణామమని అన్నారు. కోర్స్ కోఆర్డినేటర్ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను , ఇందులో భాగంగా చర్చించబోయే అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎన్ఐటి వరంగల్ ఆచార్యులు రామ్లాల్ యువ ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో డా॥మిర్యాల రమేష్, డా॥మారం వెంకట రమణారెడ్డి, కే.అరుణప్రియ, డా॥లక్ష్మీ ప్రభ, డా॥శ్వేత, డా॥ప్రవళిక, డా॥సురేష్ రెడ్డి, డా॥జ్యోతి తదితరు అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.






## క్రీడాకారులకు ప్రోత్సహించేందుకే

## సిఎం కప్ పోటీలు

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 12** క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎం కప్ క్రీడాపోటిలను ప్రభుత్వం నిర్వహిస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, గురువారం నాడు నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీలను ఆయన ప్రారంభించి, అనంతరం క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడరు..ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, శితిదిళీ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి మేకల నాగయ్య, అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

*కేతేపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామానికి చెందిన మాచర్ల మారయ్య(లేట్) కుమారుడి వివాహ మహోత్సవానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కేతేపల్లి మండలంలో


## ఇందిరమ్మ ఇండ్ల సర్వే

*కేతేపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఎంపిడివో బి. శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరితో పాటు ఎంపివో నాగమణి, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, ఇందిరమ్మ కమిటి సభ్యులు జటంగి వెంకటనర్సయ్య, ఏ. మహేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ



వార్త

# ఆరోగ్య కేంద్రం లో 108 వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్





ఇలా త్రిపాటి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 12:** రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సౌకర్యాలతో కనగల్ మండలానికి కేటాయించిన అంబులెన్స్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న అంబులెన్స్ కు భిన్నంగా సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేసి రూపొందించిన 108 అంబులెన్స్ వాహనాన్ని కనగల్ మండలానికి కేటాయించింది.ఈ వాహనాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కనగల్ మండల కేంద్రంలో ప్రారంభించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన అధునాతన 108 అంబులెన్స్ వాహనంలో మానిటరింగ్ వ్యవస్థతోపాటు, ఎదైనా పాయిజన్ కేసు వచ్చినట్లైతే దానికి అంబులెన్సులోనే చికిత్స అందించే విధంగా సౌకర్యాలు ఈ అంబులెన్స్ లో ఉన్నాయని ,ప్రజలు ఈ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆమె సబ్ సెంటర్ వారిగా మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంపొందింపజేయాలని అన్నారు.ఆయా సబ్ సెంటర్లకు ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, జబ్బులు,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో నాణ్యత పరంగా సేవలను పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదలే వస్తారని, అందువల్ల వారికి వైద్య సేవలు అందించడంలో ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ పక్కనే నిర్మాణంలో ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని పరిశీలించారు.భవన నిర్మాణం పూర్తయినందున ప్రారంభానికి కావలసిన ఏర్పాట్లను చేయాలని చెప్పారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి,సి పి ఓ వెంకటేశ్వర్లు,తహసీల్దార్ పద్మ, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

# గ్రామీణస్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేయాలి

*కట్టంగూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త*



గ్రామీణ స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేసేందుకు బూత్ కమిటీలు కృషి చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ ఈ మేరకు ఆయన మండల కేంద్రంతోపాటు ఈదు లూరు గ్రామాల్లో జరిగిన బిజెపి బూత్ కమిటీల నియామక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గడప గడపకు ప్రచారం చేయాల్సి ందిగా పిలుపునిచ్చారు. ఈదులూరులో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శక్తి కేంద్ర ఇంచార్జ్ గున్నాల నాగరాజు అధ్యక్షతన బూత్ సమావేశం నిర్వహించి నూతన బూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. 180 బూత్ అధ్యక్షులు గా సిరిపురం వేంకటాద్రి, 181 ఆవుల అశోక్, 182 పొన్న రమేష్, 198 ఉబ్బని వెంకన్న, 199 ఊటుకూరు ఏడుకొండలు, 195 ఐతగోని శివని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ కోమటి భాస్కర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నీలం నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు బత్తిని నాగరాజు, జలంద్రచారి, పెద్ది సతీష్, ఒరుగంటి హరిబాబు, నకిరేకంటి యాదయ్య, నిమ్మనగోటి రాములు, నాగ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎస్ఓ వెంకటేశ్వర్లు

*కొండమల్లేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని చింతకుంట్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం డీఎస్ఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వరి దాన్యం ఎంత మొత్తంలో వస్తుందని, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని రైతులతో కలిసి పరిశీలించారు.వరి ధాన్యాన్ని తీసుకుని తేమ శాతం ఏ విధంగా ఉందని ఆయన తనిఖీ చేశారు.ప్రస్తుతం ధాన్యాన్ని ఎంత వరకు కొనుగోలు చేశారని, ఇంకా ఎంత వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి ఆయన తెలుసుకున్నారు.రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసు కోవాలని, తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన అన్నారు.రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ధాన్యాన్ని కొనుగోలు చేసి వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మండల పరిధిలోని సాయి శ్రీనివాస, సాయి లక్ష్మీ, సాయి నారాయణ పార్ బాయిల్డ్ రైస్ మిల్లులలో ధాన్యం నిలువలను తనిఖీ



చేశారు. అనంతరం పార్ బాయిలు రైస్ మిల్లులలో ధాన్యం పరిశీలించి 202324 రబీ సీజన్ కు సంబంధించి కష్టం మిల్లింగ్ రైస్ ఎఫ్ సి ఐ కి ఎంత పంపించారో రికార్డులను పరిశీలించారు.వారివెంట జిల్లా సివిల్ సప్లై కార్పొ రేషన్ మేనేజర్ హరీష్, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, సైదులు, సీఈఓ తిరుపతిరెడ్డి, ఏఈఓ సురేష్, సెంటర్ ఇంచార్జ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలు ప్రారంభం
మండల ప్రత్యేక అధికారి నాగమల్లేశ్వరరావు



**పెద్ద అడిశర్లపల్లి,డిసెంబర్ 12 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతో గాను దోహదపడతాయని, విద్యార్థి దశ నుండే పిల్లలు చదువుతోపాటు ఆటల పోటీలలో కూడా రాణించాలని మండల ప్రత్యేక అధికారి నాగమల్లేశ్వరరావు అన్నారు, గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలను పిఏ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారం భించారు, ఈ సందర్భంగా ఉమ్మడి పీఏ పల్లి విద్యాధికారులు మాట్లా డుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు, అంతేకాకుండా క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించడంతోపాటు శారీరక దృఢత్వం పెంపొందించడంతోపాటు వ్యక్తుల మధ్య స్నేహపూర్వకమైన సంబంధాలు ఏర్పడతాయని అన్నారు, విద్యార్థులు గెలుపు ఓటములను సాధారణంగా భావించి గెలుపొందిన వారు రాబోయే కాలంలో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని వారు ఆకాంక్షించారు, ఓడిపోయిన విద్యార్థులు ఓటమిని గెలుపుకు తొలి మెట్టుగా భావించి నిరుత్సాహ పడకుండా మరింత క్రీడా నైపుణ్యంతో రాణించాలని, క్రీడా రంగంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు అన్నారు, ఈ కార్య క్రమంలో ఎంపీడీవో ఎల్. చంద్రమోళి, తాహాశీల్దార్లు శ్రీనివాస్ రావు, దీవెన మధువాసిని, ఎంఈఓ లు ఎ. వెంకటయ్య. సముద్రాల శ్రీనివాస్, ఆర్ ఐ క్రాంతి,తిరుపతి రెడ్డి, ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## : ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు

*కట్టంగూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త*




విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో రాణించాలని కట్టంగూర్ ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాశరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన కట్టంగూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ క్రీడలు చదువులో భాగమేనని, చదువుకుంటూనే విద్యార్ది దశలో క్రీడా పోటీలలో పాల్గొనా లన్నారు. క్రీడాలలో రాణించిన క్రీడాకారులకు మంచి భవిష్యత్తు మంచి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. మండల స్థాయి క్రీడలు అనంతరం జిల్లా స్థాయి క్రీడలు జరుగుతాయని, జిల్లా స్థాయికి ఎంపికైన కట్టంగూరు మండల క్రీడాకారులు జిల్లా స్థాయిలో పోటీలలోగెలుపొంది కట్టంగూరు మండలానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. కబడ్డీలో 12 మంది క్రీడాకారులు, వాలీబాల్ లో 12 మంది క్రీడాకారులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి, ఫిజికల్ డైరెక్టర్లు విజయ్ కుమార్ , శ్రీనివాస్, మాణిక్యం, రాజశేఖర్ రెడ్డి , పుల్లయ్య పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ టీజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎర్ర ఆంజనేయులు

**దేవరకొండ, ప్రభాత వార్త, డిసెంబర్ 12:** ఎమ్మార్పీఎస్ టీజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎర్ర ఆంజనేయులు మాదిగను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింత బాబు మాదిగ చేతుల మీదుగా గురువారం నియామక పత్రాన్ని అందజేసినట్లు ఆంజనేయులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఎర్ర ఆంజనేయులు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీ ఎస్ టీజీ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న తో పాటు ఆ సంఘం రాష్ట్ర నాయ కత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



ఈ పదవితో తన బాధ్యత మరింత పెరిగిందని, మున్ముందు సంఘం బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసి, ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





**భువనగిరి రూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు పాఠశాల నుంచి విద్యార్థులను బావి శాస్త్రవేత్తలుగా ప్రోత్సహించి వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. భువనగిరి మండలం రాయగిరిలోని విద్యా జ్యోతి ఉన్నత పాఠశాలలో గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్అవార్డు ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి ప్రదర్శ నను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా మార్చేందుకుఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు భావిశాస్త్ర వేత్తలుగా ఎదగాలంటే ఉపాధ్యాయులు బోధించే బోధనలు వాస్తవిక దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని బోధించాలన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను ప్రోత్సహించడం, బాధ్యత యుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం మన అందరి కర్తవ్యం అని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రదర్శనను పరిశీలించారు. ప్రదర్శించిన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతోపాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు సృజనాత్మకత నైపుణ్యం ను పెంపొందించు కోవాలని అలాగే వినూత్నమైన ఆలోచనలతో ప్రతి ఒక్కరు అలోచించి తమ భావి జీవితానికి పునాదులు వేసుకోవాలని సూచించారు. జిల్లా వైజ్ఞానిక సదస్సులో భాగస్వాములైన విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని కాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన జిల్లా విద్యార్థులు ముందు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి సత్య నారాయణ సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ ఫీలింగ్ స్టేషన్ ప్రారంభం

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం, మాజీ ఎంపీ బూర.**



**బీబీనగర్ డిసెంబర్ 12, ప్రభాతవార్త:** మండలంలోని కొండమడుగు మెట్టు వద్ద శ్రీ బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్ గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్స వంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ లు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్ ప్రోపరేటర్ నిరుగొండ బాల్ రాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ కడెం లతారాజేష్ బాబు, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి , నాయకులు మైలారం ఆనంద్, భువనగిరి స్వామి, చంద్ర గాని బాలకృష్ణ గౌడ్ గాండ్ల బాలరాజు, బత్తుల శ్రీనివాస్ గౌడ్, దేశం ముత్యాలు, పెంటబోయిన ఎట్టయ్య, జల్లి అంజయ్య, మొలగరం పాండు, బాల్ నర్సింహ్మా, చంద్ర గాని కొండల్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, రమేష్, ఎండి అప్రోజ్ఆలి, తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలన్నీ నీటి మూటలే

**మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు.**



**మోత్కూర్ డిసెంబర్ 12 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలకు అమలు కానీ ఆర్ గ్యారంటీలను రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి పనిచేస్తుందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తీవ్రంగా విమర్శించారు మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాధ్యం కానీ ఆర్ గ్యారంటీలను పిచ్చి ప్రజలను మోసం చేయడమే కాకుండా రాష్ట్రంలో ఆర్థిక సంక్షేమం సృష్టించిందని ఆయన అన్నారు ఎకరానికి 15 వేల రూపాయలు రైతుబంధుస్తామని పెన్షన్ 4000 చేస్తామని మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇస్తామని మోసం చేసిందని ఆయన విమర్శించారు కేంద్రం ఇచ్చిన నిధులతో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం జాతీయ రహదారులు నిర్మించి భూ వ్యాపారం పెంచిందని కానీ కాంగ్రెస్ అందుకు ఎదురుంగా కేంద్రం ఇచ్చిన నిధులను తప్పుదోవ పట్టిస్తుందని చెప్పారు నాలుగు కోట్ల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ను స్థానిక ఎన్నికల్లో మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు జెమిని ఎన్నికలకు ప్రజల సిద్ధం కావాలని ఉచిత హామీలతో రాష్ట్ర ప్రభుత్వం కుదేర అవుతుందని రాష్ట్రంలో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందు ఉంటుందని తెలిపారు ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య జిల్లా బిజెపి నాయకులు కొనతం నాగార్జున రెడ్డి గౌరీ శ్రీనివాసు శ్యాంసుందర్ రెడ్డి పట్టణ బిజెపి అధ్యక్షుడు పోచం సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# వేతనాలు పెంచమంటే దాడులు చేస్తారా

**బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వానికి సూటి ప్రశ్న**

**మోత్కూర్ డిసెంబర్ 12 ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్కు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన ఆశా వర్కర్లు అరెస్ట్ చేసి దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని సూటి ప్రశ్న వేశారు గురువారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన ఆశా వర్కర్లపై దాడి చేసి గాయపడిన మోత్కూర్వాసి ఆశా వర్కర్ రహీం బి పరామర్శించారు అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ 18 వేల రూపాయలు వేతనాలు పెంచాలని డిమాండ్ చేసిన ఆశా వర్కర్లపై దాడి చేయడం ఏమైనా చర్యని అధికారులకు రాకముందుకు మాట ఇచ్చిన కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు చంద్రబాబు నాయుడు లాగానే రేవంత్ రెడ్డి వారసత్వం పుచ్చుకొని అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు గాయపడిన ఆశ వర్కర్ రహీంబికి కంచల రామకృష్ణాడి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పి రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకోబు రెడ్డి మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను మాజీ సర్పంచ్ కొండా సోమల్లు మర్రి అనిల్ గా అన్నం దాసు సాగరు బోడ శీను బొరియ శ్రీను కూరెళ్ల పరమేష్ మొరిగాల శీను కూలీల ఇంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## భువనగిరి వార్త



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



**భువనగిరి రూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త :** భువనగిరి మండలంలోని కునూరు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా (రెవిన్యూ) అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించి, సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మండల పంచాయతీ అధికారి దినాకర్, కునూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి , మాజీ ఎంపిటిసి పాశం శివా నంద్ పాల్గొన్నారు.

# క్రీడల్లో విద్యార్థులు రాణించాలి : గోలి పింగల్ రెడ్డి

*బీబీనగర్ డిసెంబర్ 12, ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలలో భాగంగా బీబీనగర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి గురువారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలలో స్థానం ఉంటుందని తెలిపారు. మండల కేంద్రంలో ఈ నెల 10 నుండి జరిగిన మండల స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు గోలి పింగల్ రెడ్డి భోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ గడ్డం బాలకృష్ణ గౌడ్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణుని రుక్మిణి కళ్యాణం

**గుండాల, డిసెంబర్ 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీవేణు గోపాల స్వామి ఆలయంలో గురువారం ఆలయ అర్చకులు శ్రీనివాస్ వేణు చార్యులు ఆధ్వర్యంలో సుదర్శన యాగం లో భాగంగా రుక్మిణి శ్రీకృష్ణుని కళ్యాణం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా సుదర్శన యాగంలో శ్రీనివాస్ దంపతులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. గోవిందా నారాయణ హరే నామస్మరణతో ఆలయంలో మార్మోగాయి. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీనివాస్ శర్మ, కాటూరి ఆనంద చార్యులు, కృష్ణమాచార్యులు, అనిల్ శర్మ, సూదగాని రామచంద్రయ్య, శ్యామ్ శెట్టి శ్రీనివాస్ ,బజ్జు రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# పోలింగ్ కేంద్రాల ప్రదర్శన

## ఇంచార్జి ఎంపిడిఓ రమేష్

మిర్యాలగూడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ సిబ్బంది ముమ్మర ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం మండల పరిధిలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంల్లోవివిధ రాజకీయపార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో వార్డుల వారీగా గుర్తించిన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శనకి ఉంచినట్లు ఇంచార్జి ఎంపిడిఓ మాతంగి రమేష్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపుకుసంబంధించిన అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామ పంచాయతీ



కార్యదర్శుల దృష్టికి ఈనెల 13లోగా తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి కామ్రేడ్ సోమరాజు

## ఎంసిపిఐయూ

మిర్యాలగూడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఎంసిపిఐయూ ఉమ్మడి ఎపి రాష్ట్ర సహాయ కార్యదర్శి దివంగత కామ్రేడ్ సోమరాజు పేదల పెన్నిధి అని ఎంసిపిఐయూ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఎంసిపిఐయు జిల్లా సహాయకార్యదర్శి పోతుగంటి కాశీ, ఎఐకెఎఫ్ జిల్లా అధ్యక్షులుమోహన్‌నాయక్, ఏఐఎఫ్‌డిడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు రామాంజి జ్యోతి, ఎఐఎస్‌డివై జిల్లా కార్యదర్శి కిరణ్, ఎఐఎస్‌డిఎస్ జిల్లా కార్యదర్శిభరత్‌లు కొనియాడారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గురువారం నల్లగొండ జిల్లా కమిటి అధ్వర్యంలోపట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమరాజు వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వ




హించారు. కూలీ రేట పెంపు, శ్రమకు తగ్గ వేతనం, రైతు కూలీలకు భూ పంపిణీ చేసి రైతు, గీత, గిరిజన, యువజనవిద్యార్థి, మహిళ పోరాటాలకు అండగా నిలిచి చైతన్య ప్రధాత కామ్రేడ్ సోమరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రవి, మల్లేష్, యాదమ్మ, ఇమ్మానియల్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాత స్థలంలోనే పంచాయతీ భవనాన్ని నిర్మించాలి



.త్రిపురారం. ప్రభాతవార్త:

మండలంలోని మాటూరు ప్రస్తుత గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 20 లక్షల నిధులు మంజూరయ్యాయి. నూతన పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలవిషయమై గ్రామ ప్రజల్లో భిన్నాభిప్రాయం వ్యక్తం కావడంతో నూతన పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం కావట్లేదు. అందరికీ అందుబాటులో గ్రామం మధ్యలో ఉన్న పాత భ వనాన్ని పూర్తిగా తొలగించి అదే స్థలంలో నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించాలంటూ గురువారం గ్రామస్తులు ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ ధనావత్ సైదా నాయక్, మాజీ ఎంపీటీసీ రవి నాయక్,నాయకులు మడుపు వెంకటేశ్వర్లు, బాలు నాయక్ లు మాట్లాడుతూ గ్రామంలో కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కొరకు గ్రామం చివర స్లమ్ ఏరియాలో ప్రభుత్వం ఇండ్ల స్థలాల కొరకు 20062007 లో సర్వే నెంబర్ 73, 74 లోయ 6 16 కుంటల భూమిని కొంతమంది రైతుల ద్వారా 119 మంది లబ్ధిదారుల ఇండ్ల స్థలాల కొరకు భూ సేకరణ జరిపిన ఖాళీ స్థలాలలో నూతన భవనం నిర్మించాలంటూ అర్థం లేని వాదనలతో అధికారులను తప్పు దోవ పట్టి స్తున్నారన్నారు. గతంలో భూసేకరణ జరిపిన స్థలంలో నూతన పంచాయతీ భవనం నిర్మిస్తే ఊరి చివర కావడంతోపాటు గ్రామపంచాయతీలోనిపలు ఆవాసాల ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుందని వారు ఆరోపించారు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ స్థల వివాదం పై పాత స్థలంలోనే నిర్మించాలంటూ గ్రామస్తులు మండల అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. గ్రామంలో మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకు అందరికీ అందుబాటులో ఉన్న పాత గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తిగా తొలగించి అదే స్థలంలోనే నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

# అభివృద్ధి కార్యాచరణ పై ప్రతిపాదనలివ్వండి

## మండల ప్రత్యేక అధికారి శ్రీదేవి.

త్రిపురారం. ప్రభాతవార్త:

మండల అభివృద్ధి కొరకు వివిధ పద్ధతుల కింద మంజూరైన నిధుల వినియోగంపై అవసరమైన ప్రతిపాదనలు ఆయాశాఖల అధికారులు సమర్పించాలని మండల ప్రత్యేక అధికారి వందనపు శ్రీదేవి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో పనుల గుర్తింపు కొరకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు వివిధ పద్ధతుల కింద మంజూరైన నిధుల వినియోగం కొరకు ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ నిబంధన మేరకు నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో త్రాగునీరు, పారిశుధ్యం తదితర పనులు చేపట్టేందుకు పనుల గుర్తింపు కొరకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ో కున్ రెడ్డి విజయ కుమారి, సుధీర్ కుమార్, రవి నాయక్, వెంకట్ రెడ్డి, మోహన్ గాంధీ, భరద్వాజ్ లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సేవంత్ డే పాఠశాల లో 2024 సి ఎమ్ కప్ పోటీలకు ఎంపికలు

:మాడుగులపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త

:మాడుగులపల్లి మండలం లోని, సేవంత్ డే పాఠశాల లలో, ( సి ఎమ్) కప్ 2024 కు, డిసెంబర్ 13 న , ఖో ఖో, వాలీ బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలకు,ఎంపిక లు జరుగుతున్నట్లు, మండలంలోని అన్ని పాఠశాలాల నుంచి ఉత్సాహ వంతులైన, విద్యార్థుల ను ఈ ఎంపిక పోటీలలో పాల్గొనుటకు, ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులను ప్రోత్సహించ వలిసిందిగా ఇక్కడ ఎంపికైన విద్యార్థుల ను, జిల్లాస్థాయి పోటీలలో తలపడనున్నట్లు, మాడుగులపల్లి ఎమ్ పి డి ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకు తెలిపారు, ఈ కార్యక్రమం లో, కన్నెకల్ ఎచ్ ఎమ్, ఎమ్ ఈ ఓ వెంకటమ్మ, పి ఈ టీ లు మొదలగు వారు పాల్గొన్నారు.

# రాజపేటలో భగవద్గీత తో నగర సంకీర్తన

రాజాపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

శ్రీమద్ భగవద్గీత జయంతి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన రాజపేటలో రెండ వసారి 18 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయిన సం దర్భంగా భగవద్గీత తో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి నగర సంకీర్తన చేశారు. ఉ తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్, టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం మండల అధ్యక్షులు నంగునూరు రాజేశ్వర్ ముగ్గురు కలిసి వచ్చే ఏడాది మొదటి శ్రీమద్ భగవద్గీత జయంతి ఉత్సవాలను సొంత ఖర్చులతో ఘనంగా నిర్వహించనున్నట్లు హామీ ఇచ్చారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర ఆధ్వర్యంలో ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా భువనగిరి నుండి శైవ క్షేత్ర వనితశక్తి మహిళా బృందం పాల్గొన్నారు. 18 సంవత్సరాల పాటు గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని సహకరించిన శ్రీ రామకృష్ణ సాయి మందిరం నిర్వాహకులకు, భక్తులకు రాపోలు రామచంద్రారెడ్డి అంజమ్మ కృతజ్ఞతలు చెప్పారు




# కీడల్లో ప్రతిభకనబర్చి ఉన్నతస్థాయికి ఎదగాలి

## మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ పి.లోకేష్

మిర్యాలగూడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త



క్రీడల్లో ప్రతిభకనబర్చి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ పిల్లి లోకేష్ అన్నారు.గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఎం కప్‌టోర్నిలో భాగంగా నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్,ఖోఖో ఎంపిక పోటీలను మిర్యాలగూడ ఇంచార్జి ఎంపిడిఓ మాతంగి రమేష్, ఎంఇఓ బాలునాయక్, కౌన్సిలర్ రవినాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలతో క్రమశిక్షణ, మానసిక ఉల్లాస ందేహదారుఢ్యానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిలు వెంకటరత్నం, శ్రీనివాస్‌రెడ్డి, ఇందిర, వెంకటయ్య, అరుణ,ఉత్తమ అవార్డు గ్రహీతకొర్ర కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు ఉద్యమంలో మాదిగ విద్యార్థులు పాల్గొనాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త




మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ నాయకత్వంలో జరిగే ఎస్సీ వర్గీకరణను సాధించేంత వరకు ప్రతి మాదిగ విద్యార్థి క్రియాశీలకంగా పనిచేయాలని మాదిగ విద్యార్థి సమాఖ్య(ఎంఎస్ఎఫ్) జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్‌మాదిగ పిలుపునిచ్చారు. ఈనెల 18న నల్లగొండ మహాత్మగాంధీ విశ్వవిద్యాలయంలో జరిగే మాదిగ విద్యార్థుల సదస్సు సన్నాహక సమావేశానికి ఎంఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జి మచ్చ ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అయన మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాల హక్కుల సాధన కొరకు మాన్యశ్రీ మందకృష్ణమాదిగ నాయకత్వంలో 30ఏళ్ల సుధీర్ఘ ఉద్యమ పోరాట ఫలితమే సుప్రీం కోర్టు వర్గీకరణ అనుకూల తీర్పు అన్నారు. దాన్ని అమలు చేసే క్రమంలోవర్గీకరణాలతో కలిగే ప్రయోజనాలపై ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల బాధ్యులు విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. మంద కృష్ణమాదిగపాల్గొనే ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తరలి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి నూకపంగ మోహన్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:




రాజీ మార్గమే రాజమార్గం అనే న్యాయ సూత్ర ప్రాతిపదికన జాతీయన్యాయ సేవా సదన్ ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహి ంచనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై వైప్రసాద్ తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ స్వల్ప వివాదాలకు పాల్పడి రాజీ పడే వీలున్న అన్ని కేసులలో క క్షిదారులు అవగాహనతో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

సూర్యాపేట వార్త

# గ్రామ పంచాయితీ ఎన్నికల పై సమీక్ష సమావేశం

నాగారం డిసెంబర్ 12 ప్రభాతవార్తా

స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం నాగారం మండల పరిషత్ కార్యాలయం లోగుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో కె. మారయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసాయిదా పోలింగ్ స్టేషన్ల వివరముల పై గుర్తింపు పొందిన రాజకీయ నాయకును సలహాలు, సూచనలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు ఉంటే తెలుపవలసిందిగా కోరారు. ముసాయిదా ఓటర్ల జాబితా ఎలాంటి తప్పులు లేకుండా డబల్ ఎంట్రీ లేకుండా చూడాలని పోలింగ్ సెంటర్లు అందరికీ అనుకూలంగా ఉండేటట్లు చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితా పొందిన రాజకీయ పార్టీలకు ఇవ్వడం జరుగుతుందని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల



బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య ,బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, బి ఆర్ ఎస్ నాయకులు కూరం వెంకన్న బిజెపి మండల అధ్యక్షుడు ముల్కూరి చిరంజీవి బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు రాంబాబు సిపిఎం మండల కార్యదర్శి కడియం కుమార్ టిడిపి నాయకులు పి ఉప్పలయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయినా వెంకట భిక్షం జాజుల వీరయ్య బయ్యం వెంకన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ దశరథ అధ్యక్షులు సునీల మహేష పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు ఇస్తా మనీ చెప్పి ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

తుంగతుర్తి. డిసెంబర్. 12 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు మహిళలు నిరుద్యోగుల కు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ తో నే మార్పు సాధ్యం అవుతుందని ఆ పార్టీ మాజీ ఎంపీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గారడి ప్రభుత్వముగా కొనసాగుతుందని ఆరు అబద్దాలు 66 హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ మోసాలపై ప్రభుత్వ వైఫల్యాలపై రాష్ట్రంలో బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు మాయ మాటలు చెప్పి రైతులకు రైతుబంధు ఎకరాకు 15000 ఇస్తామని. మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని. కౌలు రైతుకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి. రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కారు ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని రేవంత్



రెడ్డి పూటకు ఒక మాట చెప్తూ ప్రజలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి. తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా. యశ్వంత్. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్. మాజీ సర్పంచ్ సంకినేని సరూప రవీంద్రరావు. పులుసు వెంకటనారాయణ గౌడ్. గొప్పగాని రమేష్ గౌడ్. అంబటి రమేష్. కత్తుల నరేష్. పెండెం యాదగిరి. ఎస్కే రఫిక్. ఉప్పులు లింగయ్య. వివిధ గ్రామాల బిజెపి కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలి

మోతె.. డిసెంబర్12 ప్రభాతవార్త.

.రావిపహాడ్ గ్రామంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్న ఇథనాల్ ప్యాక్టరీ అనుమతులు ఎత్తివేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ,జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోతె మండల పరిధిలో రావిపహాడ్ గ్రామంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న మహా ధర్నాకు శెట్టిగూడెం, కూడలి, అప్పన్నగూడెం, సర్వారం. గోల్ తండతో పాటు పలు గ్రామాల ప్రజలు, రైతులు, అఖిల పక్ష పార్టీలు సిపిఎం, న్యూడెమొక్రసీ పార్టీలు మద్దతు తెలిపాయి. ఎన్ఎంకె ఇథనాల్ ప్యాక్టరీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్యమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఇథనాల్ కంపెని గ్రామాల మధ్య నిర్మిస్తే కంపెనీ నుంచి వెలువడే విష వ్యర్థాలు కిలోమీటర్ల దూరంలో విష వ్యర్థాలు భూమిలోకి ఇంకిపోయి విషమయమై ఎడారిగా మారుతుందన్నారు. మనుష్యులు, జీవరాసుల మనుగడకే ప్రమాదమన్నారు. ప్యాక్టరీ నిర్మిస్తే రోజుకు 7లక్షల 50 వేల లీటర్ల నీరు ప్యాక్టరీ వారు వినియోగిస్తే భూగర్భ జలాలన్నా అడుగంటిపోయి పంట భూములన్ని ఎడారులుగా మారుతాయన్నారు. దీంతో గ్రామాల్లో ఉన్న ప్రజలందరు పట్టణాలకు వలసలు వెళ్లే ప్రమాదం



పొంచి ఉందన్నారు. ఇలాంటిప్రమాదకరమైన కంపెని నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారన్నారు. గత బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు ఇథనాల్ కంపెనీ నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చాడన్నారు. ప్రజల అనుమతులు లేకుండా ఇథనల్ కంపెనీలను నిర్మించడం ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదకరమన్నారు. రావిపహాడ్ లో నిర్మించే ఇథనాల్ కంపెనీని వెంటనే మూసివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న పీడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య డివిజన్ సహాయ కార్యదర్శి చెరుకు యల్లయ్య, రైతులు కాకి నారాయణరెడ్డి, సందీప్, కుసి లింగయ్య , దిలీప్, హరిబాబు, గణేష్, మాల్సూరు, చంద్రకళ, రేణుక, సంతోష్ మాతా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లోను రాణించాలి

మోతె..డిసెంబరు12 ప్రభాతవార్త.



.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు . రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్స హించడంతో పాటు వారి నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతోనే సీఎం కప్ క్రీడా పోటీల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పిల్లలలో మానసిక ఉల్లాసం కల్గించాలని అందుకుగాను గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను గ్రామీణ స్థాయి నుండి రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తయారుచేయాలనే ప్రభుత్వం కృతనిశ్చయం తో ఉన్నట్లు తెలిపారు. క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ సంఘమిత్ర, మండల విద్యాధికారి గోపాల్ రావు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఎల్.ఎన్. చారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, నామవరం పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు కోటేశ్వరరావు, రేణుక, నాగేశ్వర్ రావు, మల్లేశ్వరి, గురులక్ష్మి, ఉపాధ్యాయులు ,తదితరులు ,పాల్గొన్నారు

# క్రీడలో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

నాగారం డిసెంబర్ 12 ప్రభాతవార్త



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తాహసిల్దార్ బ్రహ్మయ్య అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలు దేహ దారుఢ్యాన్ని పెంచుతాయని అన్నారు. సీఎం కప్ క్రీడల్లో రాణించి జిల్లాస్థాయిలో మండలానికి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మారయ్య ఎంఈఓ ప్రభాకర్ ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర చారి పి ఈ టి లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ స్వాముల ఇరుముడి

తుంగతుర్తి. డిసెంబర్ 12. ప్రభాతవార్త

శివ స్వాముల ఇరుముడి కార్యక్రమం గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ శివాలయంలో ఘనంగా నిర్వహించారు శివ స్వాములు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని 41 రోజులు మండల దీక్షను నిర్వహించి శివాలయంలో గణపతి హోమము రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని శ్రీశైలం బయలుదేరారు ఈ కార్యక్రమంలో శివ స్వాములు కాంతయ్య చారి. సత్యనారాయణ. వెంకన్న. నవీన్. శ్రీకాంత్. మధు. కిరణ్. కృష్ణ. రాములు. విలేఖరి. తదితరులు బయలుదేరి వెళ్లారు



# ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే ప్రారంభం

.నాగారం డిసెంబర్ 12 ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేను గురువారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి



ప్రస్తుతం ఉన్న ఇంటిని ఆన్లైన్లో అప్లోడ్ చేసి నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిప్పలపల్లి లక్ష్మమ్మ మంగధుడ్ల కనకమ్మ జాజుల వీరయ్య అనంతుల వెంకటయ్య నాయకులు వెంకట భిక్షం దశరథ గ్రామపంచాయతీ కరోవారి చిప్పలపల్లి మల్లయ్య సిబ్బంది ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట మండలం బేగంపేటలో శ్రీమద్ భగవద్గీత యజ్ఞం

రాజాపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

లోక కళ్యాణార్థం, ధర్మరక్షణ, శాంతి స్థాపన, భగవద్గీత ప్రచారార్థం హరే రామ హరే కృష్ణ భక్త బృందం వారు ద్వాదశి రోజున నిర్వహిస్తున్న శ్రీమద్ భగవద్గీత మహా యజ్ఞం గురువారం రోజు బేగంపేట లోని కుసుమ హరనాథ్ బాబా ఆశ్రమంలో నిర్వహించారు. తెల్లవారుజామున 4 గంటలకు మొదలై గణపతి పూజ, కలశ స్థాపన చేసి భగవద్గీతలోని 18 అధ్యాయలలోని ప్రతి శ్లోకానికి "ఓం నమో భగవతే వాసుదేవాయ స్వాహా" అనే మంత్రాన్ని పఠిస్తూ సాగిన ఈ కార్యక్రమానికి యజ్ఞకర్తలుగా నలుగురు పుణ్య దంపతులు చెడదీపు తులసి శ్రీనివాస్ , భోగ వసంత కమలాకర్ , భోగ నిర్మల నాగరాజు , చెడదీపు ప్రావణి సత్యనారాయణ కలిసి సంయుక్తంగా నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భోగ హరినాథ్ ప్రసాద దాత గా పాల్గొన్నారు. ఈ

## తపస్ పల్లి నీళ్లు వస్తున్నాయని నిరూపించాం

### గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పార్టీ కీ రాజీనామా చేస్తారా

*రాజాపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు తపాస్ పల్లి ప్రాజెక్టు నీళ్లపై సవాల్ కు సిద్ధమా? అంటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇంజ నరేష్ సవాల్ విసిరారు. గురువారం ఆయన మాట్లాడుతూ సునీత మహేందర్ రెడ్డి చేసిన సవాల్ ను స్వీకరిస్తూ రాజాపేట మండలం బోందుగుల గ్రామ చెరువు వద్ద తపాస్ పల్లి ప్రాజెక్టు నుండి వచ్చే నీళ్లను చూపిస్తా అంటు ఇంజ నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో బుధవారం చెరువు వద్దకు వెళ్లారు. రెండు గంటలు వేచి చూసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరూ రాకపోవడంతో అక్కడే పత్రిక ప్రకటన చేశారు. చాలెంజ్ అన్న మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి చాలెంజ్ స్వీకరించిన ఇంతవరకు రాలేదని ఎద్దేవా చేశారు. రాజపేట మండలంలోని అన్ని వాగులపై వంతెనలకు పనులు ప్రారంభం అవుతున్నాయని బేగంపేట రేణిగుంట బ్రిడ్జ్ పూర్తయ్య దశకు వచ్చిందని



ఇంజ నరేష్ అన్నారు ఎలక్షన్లలో ఓట్ల కోసం అక్కడకు రాని జీవోలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలనుకున్నారని తప్పుడు శంకుస్థాపనలు చేసారన్నారు. కాంగ్రెస్ పాలనలో బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే పాలనలో ఆలేరు నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇకనైనా తప్పుడు ప్రచారాలు చేయకుండా అధికార పక్షానికి సహకరిస్తూ సూచనలు ఇవ్వాలని ఇంజ నరేష్ సూచించారు. సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సమిష్టిగా గత 16 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో భాగంగా బల్ల కాళిదాసు గురుస్వామి ,పెండెం శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో గ్రామంలో అయ్యప్ప స్వామి పల్లకి సేవను నిర్వహించి అనంతరం శ్రీ గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ ,అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి పడిని వెలిగించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మంగళహారతి ,ధూప, దీప నైవేద్య కార్యక్రమాలను నిర్వహించారు



.అయ్యప్ప నామ స్మరణతో కాచారం గ్రామమంతా మారు మోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .గ్రామంలో గ్రామస్తులందరూ సామూహికంగా నిర్వహించే పడిపూజతో గ్రామమంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవనాన్ని సాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గొట్టిపర్తి బాలరాజ్, సారాబు లక్ష్మణ్, రాగిరి శ్రీనివాస్, సత్యనారాయణ, అన్ రెడ్డి మల్లారెడ్డి, ఇప్పసోములు, కాయితి నర్సిరెడ్డి, బర్ల శ్రీశైలం, పుట్ట శ్రీనివాస్, బర్మసిద్దులు, కరక ప్రదీప్ రెడ్డి, బర్మ భరత్, నవీన్ ,సాయి, 10 మండలాల నుండి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## క్రీడలలు మానస ఉల్లంఘానికి దోహదపడతాయి

*మోటకొండూర్ ప్రభాతవార్త*

డిసెంబర్ 12 క్రీడలు మానసిక ఉల్లంఘానికి దూదపడతాయి ,శరీర దారుడ్యం కల్గుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ నామా శ్రీదర్ తెలిపారు. ఆయన గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తెలంగాణ ప్రజాపాలన సందర్భంగా 202425 సి ఎం కప్ గ్రామీణ క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు చదువుతో క్రీడలలో నైపుణ్యం పేరుగుతుందని ప్రజలు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఎం పి డి ఓ ఇందిర, తహసిల్దార్ శాంతలా ల్, ఎం పి ఓ చంద్రశేఖర్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, కలకోటి రాజగోపాల్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అండాలు, గందమల్ల విశ్వరూపం, నాతి మల్లేశం, చోళ్లేటి శ్రవణ్ కుమార్, ఎండీ. ఫరూక్, బొట్ల శ్రీలత, రమేష్ పాల్గొన్నారు.

## జిట్ట బాలకృష్ణారెడ్డి విగ్రహ ఆవిష్కరణ జయప్రదం చేయండి

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా ఈనెల 14న తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో నిర్వహించే విగ్రహావిష్కరణ కార్యక్రమం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సోమరం శంకర్, మద్దారి జంగయ్య, చిలకమర్రి బసవయ్య కొమ్ము భానుచందర్ రాముడి నరేందర్ రెడ్డి, రామిరెడ్డి యాదిరెడ్డి, మైస గోని వెంకటేశం గౌడ్, బాలం రామకృష్ణ, చేరాల నిఖిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

మండల పరిధిలోని వంక మామిడి గ్రామానికి చెందిన గరిశే లింగస్వామి ఇటీవల కాలంలో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి వంక మామిడి డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోరుగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చుక్క రమేష్, బుడిగె హరీష్, ఇరుకు తిరుమలేష్, గాలి విష్ణు, చెక్క శ్రీకాంత్, బుడిగె నరసింహా, పాలెం ప్రసాద్, ఉడుతల శ్రీకాంత్, బాతరాజు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో జరిగే జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయండి

### -సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్ర రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



డిసెంబర్ 15న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో జరిగే సిపిఎం జన జాతర బహిరంగ బహిరంగ సభను జయప్రదం చేయాలని పోచంపల్లి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి అన్నారు గురువారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగే జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని జరిగే ప్రచార వాహనాన్ని వారు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిపిఎం నిరంతరం ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ పోరాటాల నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ ఎం పార్టీ అని పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారని ఆ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి భవిష్యత్తులో సమస్యలపై పోరాటాల కార్యచరణను రూపొందించుకున్నట్లు వారు తెలిపారు ఈనెల 15వ తేదీన చౌటుప్పల్ లో జరిగే జరజాతర బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాలమ్మతో నాయకులు సిల్వర్ లాలయ్య, లక్ష్మయ్య, యాదగిరి, కృష్ణ ,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.




## పశుగ్రాసాల శాస్త్రీయ సాగు పద్ధతులపై శిక్షణ

*ఆలేరు డిసెంబర్ 12 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణ కేంద్రంలో సమీకృత దాన తయారీ ఉపయోగం, పశుగ్రాసాల శాస్త్రీయ సాగు పద్ధతులపై ఒక్కరోజు శిక్షణ శిబిరం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి పివి నరసింహారావు పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అఖిల భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికల వారి ఆర్థిక సహాయంతో ఔషోహితులైన షెడ్యూల్డ్ కులాల పశుపోషణకు సమీకృత దాన పంపిణీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జై నరసింహ రావు మాట్లాడుతూ సమీకృత దాన యొక్క ఆవశ్యకత వాడే విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురించి వ్యాధులు వేయించాల్సిన టీకాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కే గోపిరెడ్డి, డాక్టర్ ఎం మోతియా, డాక్టర్ సుధీర్ బాబు, డాక్టర్ రామకృష్ణ ,డాక్టర్ చైతన్య, డాక్టర్ నవీన్, సిబ్బంది, 40 మంది పాడి రైతులు పాల్గొన్నారు

## విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు

*తుర్కపల్లి ,డిసెంబర్ 12 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో గురువారం ఘనంగా గీతా జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుడు అప్పల గోపాల శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాలను అం దంగా ముస్తాబు చేశారు. పిల్లలు శ్రీకృష్ణుని వేషధారణలతో చూపం ఎలను అలరించారు. భగవద్గీత పారాయణం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ దశరథ గౌడ్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ అనేది మతం కాదని అది ధర్మమని, జీవన విధానమని ,గీత విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా ,రాజేశ్వరి ,కల్పన, శైలజ, శిరీష, లావణ్య ,జకియా, విద్యార్థులు పాల్గొన్నారు

## సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి

*తుర్కపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త*

డిసెంబర్ 15న చౌటుప్పల్ లో జరిగే జన జాతర సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో పత్తిపాటి రమణాకర్ దర్శకత్వంలో తీస్తున్న షార్ట్ ఫిలిం ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, నాయకులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, తోటి వెంకటేశం, కోట నాగరాజు, మంత్రి నరసింహా, కోట బిక్షపతి ,సిహెచ్ దానయ్య, భగవంతు, బాలయ్య, లక్ష్మీ, భారతమ్మ ,చంద్రమ్మ పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల క్షేత్ర స్థాయి సర్వే పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలి

## - మండల స్పెషల్ ఆఫీసర్ డిసివో శ్రీనివాస్

*మేళ్లచెరువు డిసెంబర్ 12 ప్రభాతవార్త*

మండలంలోని ఎర్రగట్టుతండాలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల క్షేత్ర స్థాయి సర్వే కార్యక్రమాలను మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కోఆపరేటివ్ అ ధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారుని పూర్తి వివరాలు యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ క్షేత్ర స్థాయి సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని, మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తుదారుని కుటుంబ వివరాలన్నీ శ్రద్ధగా అప్‌లోడ్ చేయాలని కోరారు. దరఖాస్తుదారుని నివాస గృహానికి సంబంధించిన పూర్తివివరాలు, కులం, చిరునామా అన్ని వివరాలతోపాటు ఇంటి పరిస్థితిపై లోపల, బయట ఫోటోలు, కొత్తగా నిర్మించతలపెట్టిన స్థలం, దానికి సంబంధించిన పత్ర ములు, అగ్రిమెంట్లు ఫోటోలు తీయాలని, మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో ప్రధానంగా బిపిఎల్ పరిధిలో ఉన్న కు టుంబమై అయి ఉంటూ ఇల్లు లేకుండా ఉండాలని, స్థలంకు సంబంధించిన సరైన ధృవపత్రాలు ఉండాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 30 వ తేది లోపులో అని్న దరఖాస్తులకు సంబంధించిన కుటుంబ వివరాలు అప్‌లోడ్ చేయడం పూర్తికావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ,ఎంపివొ మహ్మద్ అబ్దుల్ ఫరీద్, కార్యదర్శి షేక్ మోసిన్‌తోపాటు ఇందిరమ్మ ఇండ్ల కమిటీల సభ్యులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, సర్వే కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు వెల్లడించాలి

## .. ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి

*నేరేడుచర్ల డిసెంబర్ 1 నేరేడుచర్ల*

మండలంలోని గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాల అభ్యంతరాలపై సలహాలు సూచనలు తెలపాలని ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి కోరారు. గురువారం స్థానిక ఎన్నికల ప్రణాళికలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా పై అఖిలపక్ష పార్టీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో సమావేశం జరిగింది. గత ఎన్నికలలో ఏర్పాటుచేసిన విధంగానే పోలింగ్ కేంద్రాల ఎంపిక జరిగినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అసౌకర్యాలు ఇబ్బందులు ఉన్న ఎడల మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి వివరాలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి హరి సింగ్ పలువురు రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలపై రేపటి లోగా అభ్యంతరాలు వెల్లడించాలి

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబరు12, ప్రభాతవార్త:*



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా పై అభ్యంతరాలుంటే ఈ నెల13 సాయంత్రం నాలుగు గంటల లోగా తెలపాలని ఇంచార్జీ ఎంపీడీవో లావణ్య కోరారు. గురువారం హుజూర్ నగర్ లోని మండలపరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయపార్టీ ల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల నే ఎంపిక చేసినట్లు చెప్పారు . మండలంలోని గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాల అభ్యంతరాలపై సలహాలు సూచనలు తెలపాలని కోరారు . పోలింగ్ కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే పోలింగ్ బూత్ ల మార్పులపై ఈ నెల13 సాయంత్రం4 గంటల లోగా ఎంపీడీవో కార్యాలయంలో వివరాలు తెలపాలని సూచించారు. మార్పుల కోసం జిల్లా అధికారులకు తెలియజేసి నిబంధనల ప్రకారం ఆమోదించి ఈ నెల 17 న పోలింగ్ స్టేషన్ల తుదిజాబితా ను ప్రకటించనున్నట్లు ఆమె తెలిపారు . ఈ సమావేశంలో పార్టీల ప్రతినిధులు అరుణ్ కుమార్ దేశముఖ్ , దొంగరి సత్యనారాయణ , పోసనబోయిన హుస్సేన్ , సయ్యద్ అబ్దుల్ నభి , చల్లా వంశీ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సంక్షేమానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషి

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త*

హుజూర్ నగర్ నియోజకవ ర్గంలో క్రైస్తవుల సంక్షేమానికి, అభివృద్ధికి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కృషి చేస్తున్నారని ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. హుజూర్నగర్ పట్టణంలోని న్యూ లైఫ్ సిలోయం చర్చి లో గురువారం హుజూర్నగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 లక్షల రూపాయలతో క్రైస్తవుల స్మశాన వాటిక కోసం బరియల్ గ్రౌండ్ స్థలం కేటాయించడంతోపాటు నిర్మాణం నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. క్రైస్తవుల సంక్షేమం కోసం రాబోయే కాలంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి ఉత్తంకుమార్ ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవ డాక్టర్మామిడి సంసోను, సూర్యాపేట జిల్లా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ జి డేవిడ్ రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు పాస్టర్ కె కృపానందం, చైర్మన్ పాస్టర్ టి సుధాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ ఇమ్మానియేల్,సెక్రటరీ పాస్టర్ దేవదానం,వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ యాకోబు పాస్టర్నాగేశ్వరరావు నియోజకవర్గ పరిధిలో ఏడు మండలాల పాస్టర్లు పాల్గొన్నారు..




# అయ్యప్ప సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం

*బీబీనగర్ డిసెంబర్12, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శివాలయంలో అయ్యప్ప స్వామి సన్నిధానంలో మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి సన్నిధానం స్వాములతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శుక్లాం గురు స్వామి, బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, కాసుల సత్యనారాయణ గౌడ్, మహేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఆవుల శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, కాసుల ఆంజనేయులు, ఎండి మోహిన్ పింగల్ అన్న సేవాదళ్ టీం సభ్యులు అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం

*భువనగిరి రూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త*

:మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో పిఎసిఎస్ సంఘ సభ్యురాలు సుబ్బురు యాదమ్మ (70) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందడంతో ఆమె కుటుంబ వారసులకు 30 వేల రూపాయలను సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుండి అధ్యక్షులు మండడి లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు బల్గూరి మధు సూదన్ రెడ్డి, సుబ్బురు మహేందర్, సంఘ సిబ్బంది సీఈఓ నల్లమాస రాములు ,రైతులు పాల్గొన్నారు.




# 16 నుండి శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలు

*నేరేడుచర్ల డిసెంబర్ 12 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 16 నుండి జనవరి 13 వరకు అత్యంత సాంప్రదాయ సిద్ధంగా వైభవంగా ధనుర్మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గురువారం తెలిపారు, ఈనెల 16 నుండి జనవరి రెండు వరకు ప్రతిరోజు ఉదయం 4.00 గంటల నుండి 6.30 గంటల వరకు తిరుప్పావై సేవా కాలం, జనవరి 3 నుండి 13 వరకు ప్రతిరోజు ఉదయం 6.00 గంటల నుండి 10.00 గంటల వరకు తిరుప్పావై సేవా కాలం, జనవరి 10న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, జనవరి 11న కుడారై, జనవరి 13న భోగి కళ్యాణము నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రతిరోజు జరిగే పూజా కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ధనుర్మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు

# మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో హుజూర్నగర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 12,*



ప్రభాతవార్త కోదాడ,హుజూర్నగర్ డివిజన్ స్థాయిలో బుధవారం కోదాడ పట్టణం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణిత శాస్త్ర డివిజన్ పాఠశాలల స్థాయి విద్యార్థి టాలెంట్ టెస్టులో హుజూర్నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఐల మోనిక ద్వితీయ స్థానం సంపాదించింది, పోటీలో గెలుపొందిన బాలిక మోనికకు విజేత సర్టిఫికెట్ ,మెమెంటో,500 రూపాయల నగదు బహుమతిని ఈ సందర్భంగా ప్రధానం చేశారు . గురువారం బాలికల పాఠశాల గణిత ఉపాధ్యాయు నిలు జీవన,కరుణలతోపాటు బాలిక మోనిక ను ప్రధానోపాధ్యా యురాలు శ్రీమతి జయప్రద, ఇతర ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపి శుభాకాంక్ష లు తెలిపారు

# ఇందిరమ్మ గృహాల ఎంపిక పారదర్శకంగా చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు నవీన్ కుమార్

*నేరేడుచర్ల,డిసెంబర్ 12 ప్రభాతవార్త*

: ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా పారదర్శకంగా చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్అన్నారు. గురువారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులతో కలిసి మాట్లాడారు. ఖాళీ స్థలం ఉండి అంగవైక్యం ఉన్నవారికి, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న వారికి, ఒంటరి మహిళలకు ముందుగా ఇందిరమ్మ గృహాలు కేటాయించాలన్నారు. అర్హులైన వారందరికీ కూడా త్వరగా రేషన్కార్డులు మంజూరు చేసి సన్న బియ్యం పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కనకారాజుల రాంబాబు, ఇంజమూరి రాజేష్, కుర్రి రమేష్ ఉన్నారు.

## మండల స్థాయి క్రీడల్లో ప్రతిభను చాటుకోవాలి

చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే క్రీడల్లో క్రీడా నైపుణ్యాన్ని మరింత మెరుగుపర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని డా॥ముస్కు మధుసూదన్‌రెడ్డి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో సిఎం కప్-2024 మండల స్థాయి క్రీడోత్సవాలను గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడా నైపుణ్యాన్ని మరింత వెలికి తీయాలన్న లక్ష్యంతో మండల స్థాయి క్రీడా పోటీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు భోజనాలతో పాటు జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు బస్సు సౌకర్యాన్ని మున్సిపల్ చైర్మన్ రాజు కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఎంఇఓ గురువారావు, కౌన్సిలర్ బందమీది మల్లేశం, ఆలె నాగరాజు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పిఈటి ఉపాధ్యాయులు తదితరులున్నారు.







## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా గురువారం బొంగు రాజు-ప్రశాంతి కుమారుడు శివాన్స్, కుమార్తె సహస్రలు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహ, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉపాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోను, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.



## కల్తీ లేని వంట నూనులనె సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన ప్రజలకు కల్తీ లేని వంట నూనెలను అందించాలన్న లక్ష్యంతో తుల్జా భవానీ షాపు నిర్వాహకులు ముందుకు సాగాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చిన్నకొండూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తుల్జా భవానీ చెక్క గానుగ నూనెల యూనిట్‌ను ఆయన గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణగౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు

# కన్నుల పండుగగా గీతా జయంతి వేడుకలు

చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని శ్రీ కృష్ణ గీతా మందిర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గీతా జయంతి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. 49వ వార్షిక శ్రీ మద్భగవద్గీతా జయంతి జ్ఞాన యజ్ఞంను నిర్వహించారు. స్వామి వారి అభిషేకం, గణపతిపూజా, శ్రీకృష్ణ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నగర సంకీర్తన, ధ్వజారోహణము, శ్రీ భగవద్గీతా జ్ఞాన యజ్ఞం, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదములు, భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ అధ్యక్షులు గద్దం యాదగిరి, ఉపాధ్యక్షులు జెల్లా శ్రీశైలం, పొట్టబత్తిని పురుషోత్తం, అలామసిపేట రామకృష్ణ, సుదర్శన్, బాల నర్సింహ, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణ్‌మూరిత, రాఘవేందర్, గద్దం నర్సింహ, జెల్లా ఈశ్వరమ్మ, గద్దం జయశంకర్, రమాశంకర్, బాలరత్నం, గ్రామస్తులు, మహిళా భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చౌటుప్పల్ మార్కెట్ కమిటీని మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలి

చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా నేటి వరకు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రకటించలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆరోపించారు. ఎస్సీ వర్గానికి కేటాయించిన ఈ మార్కెట్ చైర్మన్ పదవిని మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని మార్కెట్లకు పాలకవర్గాన్ని కేటాయించారని, కేవలం చౌటుప్పల్‌ను మాత్రం నిలుపుదల చేశారని, తక్షణం మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని చైర్మన్‌గా ప్రకటించాలని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కంచరకుంట్ల కాలనీలో అయ్యప్ప మహాపడిపూజ

చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కంచరకుంట్ల కాలనీలో కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి నివాసంలో గురువారం అయ్యప్ప స్వామి మహాపడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు. బొబ్బిళ్ల మురళి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజలో అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం, సహస్రనామ స్తోత్రం, అష్టోత్తరములను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పబ్బు రాజుగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, మొగుదాల రమేష్‌గౌడ్, దోనూరి జైపాల్‌రెడ్డి, గురుస్వాములు తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, పెద్దగోని రమేష్‌గౌడ్, కంచరకుంట్ల రాంరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డిగూడెంలో దివీస్ ఉచిత మెగా వైద్య శిబిరం

చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త




చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు చెందిన 118 మంది విద్యార్థినీ విద్యార్థులను మెడికల్ ఆఫీసర్ డా॥జయంత్ ఆధ్వర్యంలో వైద్యులు పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు మంజుల, అజయ్‌కుమార్, బత్తుల దశరథ, ఉపాధ్యాయులు, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.

## రాజపేటకు 108 వాహనం మంజూరి పట్ల బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు

రాజపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త



రాజపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ మంజూరి కి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు చెప్పారు. బుధవారం వారు రాజపేట లో విలేకరుల సమావేశ ంలో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాకు మూడు వాహనాలు మంజూరి కాగా మారుమూల మండలమైన రాజపేటకు ఒక 108 వాహనము ఇవ్వాలని బీర్ల ఐలయ్యను కోరిన వెంటనే సానుకూలంగా స్పందించారని వారు చెప్పారు. ఈ సందర్భంగా మండల ప్రజల పక్షాన ఆయనకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రామ్ గళ్ళ శ్రీను, నమిల కేదారి గౌడ్, అంకతి బాలయ్య బిక్కు జలంధర్, మేడిశెట్టి సురేందర్, పెద్దోళ్ల జాంగీర్ పెద్దొల్ల ప్రభాకర్, గౌటి లక్ష్మణ్, నరిశెట్టి కనకయ్య, కోయ కనకయ్య తదితరులు ఉన్నారు.

## ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైన నమిల పాఠశాల విద్యార్థులు

రాజపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త



జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా రాజపేట మండలం నెమిల పాఠశాల నుండి ఇన్స్పైర్‌అవార్డ్స్ కి ముగ్గురు పిల్లలు ఎంపిక అయినట్లు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్పిజి గ్యాస్ లీకేజీ ని గుర్తించడము పై ప్రాజెక్టు ను ను వివరిస్తూ ఆటోమేటిక్ సిలిండర్ రెగ్యులర్ ఆఫ్ ఉద్దేశము, ఎల్పిజి సిలిండర్ పైపు పాడైపోయినట్లయితే రెగ్యులేటర్ గ్యాస్ లీకేజీకి డామేజ్ అయితే సిలిండర్ దగ్గర ఉన్న రెగ్యులేటర్ ఎవరూ ఆందోళన లేకుండా ఆఫ్ చేయబడుతుందన్నారు . సెలెక్ట్ అయిన ఇన్స్పైర్ అవార్డ్స్ కు గైడ్ టీచర్స్ గా టి. ప్రసూన కుమారి, వి.భారతి వ్యవహరించారని, విద్యార్థులు ఎమ్.శ్రీవాణి, ఐ.వైష్ణవి, ఎమ్.శిరీష ఇన్స్పైర్ అవార్డ్స్ లో పాల్గొన్న విద్యార్థులని చెప్పారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

తుర్కపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన రవికి 22 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యక్తిగత సహాయకులు బలరాం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకుడు బాలు యాదవ్, యాదవ సంఘం చైర్మన్ చంద్రయ్య ,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సమిష్టిగా గత 16 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో భాగంగా బల్ల కాళిదాసు గురుస్వామి ,పెండెం శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో గ్రామంలో అయ్యప్ప స్వామి పల్లకి సేవను నిర్వహించి అనంతరం శ్రీ గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ ,అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి పడిని వెలిగించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మంగళహారతి ,ధూప, దీప నైవేద్య కార్యక్రమాలను నిర్వహించారు .అయ్యప్ప నామ స్మరణతో కాచారం గ్రామమంతా మారు మోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .గ్రామంలో గ్రామస్తులందరూ సామూహికంగా నిర్వహించే పడిపూజతో గ్రామమంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవనాన్ని సాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గొట్టిపర్తి బాలరాజ్, సారాబు లక్ష్మణ్, రాగిరి శ్రీనివాస్, సత్యనారాయణ, అన్ రెడ్డి మల్లారెడ్డి, ఇప్పసోములు, కాయితి నర్సిరెడ్డి, బర్ల శ్రీశైలం, పుట్ట శ్రీనివాస్, బర్మసిద్దులు, కరక ప్రదీప్ రెడ్డి, బర్మ భరత్, నవీన్ ,సాయి, 10 మండలాల నుండి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువల దూకి యువకుడి ఆత్మహత్య

వేములపల్లి. డిసెంబర్ 12, ప్రభాతవార్త



వేములపల్లి మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలవలో దూకి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం బొల్లిగుట్ట తండా కు చెందిన లావురి శివ (24) కుటుంబ సభ్యులు పనిలోకి వెళ్లగా తండా నుండి మిర్యాలగూడ చేరుకున్న శివ అక్కడనుండి చేపల మనోజ్ అనే వ్యక్తి ఆటోలో వేములపల్లి బయలుదేరాడు. ఆటో డ్రైవర్ సెల్ నుండి మార్గమధ్యంలో తన సోదరి శారదకు ఫోన్ చేసి తాను వేములపల్లి కాలంలో దూకి చనిపోతున్నట్లుగా తెలిపాడు. కంగారు పడిన శారద తిరిగి ఫోన్ చేయగా నల్లగొండ వెళ్లాలంటూ తన ఆటోలో ఎక్కి వేములపల్లి బస్టాండ్ లో దిగాడని ఆటో డ్రైవర్ తన తమ్ముడు ఆత్మహత్య చేసుకుంటానని అంటున్నాడని కాపాడాలంటూ వేడుకోవడంతో మనోజ్ కాలువవైపు వెళ్లేసరికి అప్పటికే శివ కాలవలోకి దూకేశాడు. ఆ దృశ్యాలను వీడియో తీసిన మనోజ్ అతని సోదరికి విషయం తెలపడంతో ఆమె వారి బంధువులకు, తల్లిదండ్రులకు తెలిపింది. హుటా హుటినవేమన పెల్లి చేరుకున్న వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గల్లంతయిన శివ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది యూపీఎస్సీ అభ్యర్థి అయిన శివ ఆత్మహత్యకు పాల్పడినట్లుగా ప్రాథమిక సమాచారం అందుతుంది. మిగిలిన వివరాలు తెలియాల్సి ఉంది.

# గణిత టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

గుండాల, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి చిటుకుల శివ బుధవారం జరిగిన గణిత టాలెంట్ టెస్ట్ లో యాదాద్రి భువనగిరి జిల్లా తరపునుండి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాము తెలిపారు. శివను గైడ్ టీచర్లు దశరథ ,సురేష్ పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

# బసంతాపురంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

రాజాపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాజపేట మండలం బసంతాపురం గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను తహసీల్దార్ దామోదర్ బృందం పరిశీలించారు. బూరుగుపల్లి పంచాయతీ కార్యదర్శి జ్యోతి కమిటీ సభ్యులు రాపాక తిరుపతి, నరసింహ, లలిత, రజిత, ఉపేందర్ రెడ్డి ల సమక్షంలో పరిశీలన జరిగింది.

# పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై అఖిలపక్ష సమావేశం

త్రిపురారం. ప్రభాతవార్త:

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై అభ్యంతరాల స్వీకరణకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి వందనపు శ్రీదేవి మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో నెల 270 ముసాయిదా పోలింగ్ కేంద్రాల ప్రకటన ఈనెల 7న స్థానిక పంచాయతీ కార్యాలయ నోటీస్ బోర్డులపై ప్రదర్శించారని వాటిపై అభ్యంతరాలు ఉంటే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సహేతుకమైన,నిర్దిష్టమైన ఆధారాల తో నిర్ణీత వ్యవధిలో వ్రాతపూర్వకంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శుల ద్వారా తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి,అలంపల్లి జానయ్య, సిపిఎం, టిడిపి,బిజెపి, ఎం ఎస్ పి లకు చెందిన బాధ్యులు ద్రైద శీను, బలరాంరెడ్డి, హరీష్, మదుపు శ్రీనివాస్, ఎంపీ ఓ నారా బత్తోజు సుధీర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరు భరద్వాజ్ తదితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన గోలి నరేందర్ రెడ్డి

బీబీనగర్ డిసెంబర్ 12, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన మంద పెద్ద యాదగిరి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. యాదగిరి కుటుంబాన్ని కుటుంబాన్ని బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి గురువారం మంద పెద్ద యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి మృతికి ప్రగాఢ సంతాపం తెలిపి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బంటు నర్సింహ్మా, పిట్టల శ్రీనివాస్, సార నర్సింహా, ఎర్రోళ్ల వెంకటేష్, పొన్నాల రామయ్య, గంగదేవి కృష్ణ, కుశంగళ రములు,బీబీనగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై దాడిని తీవ్రంగా ఖండించాలి

ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 12 ప్రభాతవార్త:

హైదరాబాదులో విధుల్లో ఉన్న జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మంచు మోహన్ బాబు అమానుషంగా దాడి చెయ్యడాన్ని నిరసిస్తూ గురువారం తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విధి నిర్వాహణలో ఉన్న జర్నలిస్ట్ పై దాడిచేయడం సరికాదని,దాడిని ఖండిస్తున్నామని అన్నారు.మీడియా స్వేచ్ఛకు ఎవరు భంగం కలిగించినా ఉపేక్షించేది లేదన్నారు.సినీ నటుడు మోహన్ బాబు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని శిక్షించాలని, అంతేగాక రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తీవ్రతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు టి జె యు మండల అధ్యక్షులు గద్దం నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఖాజా పసియుద్దిన్, జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ నగేష్ ఆర్థిక చేయూత

ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 12 ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురారిశెట్టి ప్రభాకర్ (ప్రభ సేటు) అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మల్లేష్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మురారిశెట్టి మల్లేశం నాయకులు జన్నాయికోడె రాములు,ఎద్దు వెంకన్న,పైల్ల దామోదర్ రెడ్డి, చేపూరి వేణు,కోరే మల్లేష్,దిగోజు శ్రీను, రాగటి సత్యనారాయణ,ఎలినేటి మురళి,రాచమల్ల జగన్,రాచమల్ల క్రిష్ణ,తొండల అనిల్,లోడి మహేష్, గూడపూరి స్వామి,నాతి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు ఒరుగంటి సత్యనారాయణకు నివాళులర్పించి న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

తుంగతుర్తి.డిసెంబర్ 12. ప్రభాతవార్త



తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఇటీవల మరణించడంతో గురువారం మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలి పారు వారి వెంట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య. బిజెపి నాయకులు పులుసు వెంకటనారాయణ గౌడ్. రిటైర్డ్ ఉపాధ్యాయుడు పలవరపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేత

తుర్కపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పత్తి దశరథ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయన కుటుంబాన్ని తుర్కపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పసుల సత్యనారాయణ యాదవ్ లు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ కోట జాన్సన్, టౌన్ ప్రధాన కార్యదర్శి కోట జహంగీర్, బందారు యాదగిరి, వడపర్తి సత్యనారాయణ, పత్తి కొండల్ ,పత్తి సుధాకర్, నాగభూషణ్ ,యాదగిరి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి కొమరయ్య భవన ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఆలేరు డిసెంబర్ 12 ప్రభాతవార్త



దొడ్డి కుమరయ్య భవన ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలేరు కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ పంతులు కోరారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రహ దారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన హైదరాబాద్ కోకాపేటలో జరిగే దొడ్డి కొమరయ్య భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,గవర్నర్ దత్తాత్రేయ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దిరామయ్య, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ ఎగే మల్లేశం హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మండల కురుమ సంఘం నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బండి నాగయ్య, బండ వీరమల్లు, జెన్నె భిక్షపతి, మాజీ సర్పంచ్ కుల్ల నర్సింలు, మాజీ ఎంపీటీసీ తిక్క శ్రీనివాస్, మంత్రి మహేష్ ,జాంగిర్ తదితరులు పాల్గొన్నారు

# వైద్య విద్యలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

## ఎయిడ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్ డిసెంబర్ 12, ప్రభాతవార్త:

వైద్య విద్యలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టరు వికాస్ భాటియా పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఎంబిబిఎస్ 2024 బ్యాచ్ విద్యార్థులు వైద్య వృత్తిలోకి ప్రవేశించినందుకు గుర్తుగా అనాటమీ విభాగం చిరస్మరణీయమైన వైట్ కోట్ వేడుకలను గురువారం నిర్వహించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా, డీన్ అకాడమిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బయ్య షణ్ముగం, ప్రొఫెసర్ డాక్టర్ వసంత కామత్ తో పాటు వివిధ సంస్థల అధ్యాపకులు వైద్య విద్యార్థుల ప్రవేశం వృత్తి నైపుణ్యం కరుణ నైతిక అభ్యాసం పట్ల వారి నిబద్ధత సూచికగా తెల్లటి కోట్ ధరించి వేడుకలను ప్రారంభించారు. డాక్టర్ రాహుల్ నారంగ్ మాట్లాడుతూ అత్యున్నత నైతిక ప్రమాణాలను పాటిస్తూ విద్యారపరంగా రాణించాలన్నారు. నైతిక అభ్యాసం రోగి సంరక్షణ జీవితకాల అభ్యాసం భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వంతో ఆధునిక వైద్య పురోగతిని మిళితం చేస్తూ నైతిక అభ్యాసం యొక్క సూత్రాలను పాటించే విధంగా ప్రమాణం చేశారు.

## గ్రూప్2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు సిద్ధం

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



. సూర్యాపేట డిసెంబర్ 12 (ప్రభాతవార్త :

జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్2 పరీక్షలు నిర్వహించేందుకు 49 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ,కోదాడ రీజినల్ పరిధిలో 19, సూర్యాపేట రీజినల్ లో 30 పరీక్ష కేంద్రాలలో మొత్తం 16857 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్ లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్ తో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను చే సుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విధించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా (49) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, (16857) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకుడిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం. 5: 30 వరకు నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు, పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 163 బియన్ యస్ యస్ సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు, విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. ఎలాంటి అవసరానికైన 040 67445566, 040222335566. 040 24746887,04024746888. ఈ నంబర్ల కు సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మహాపడిపూజ

చౌటుప్పల్, డిసెంబర్, 12 (ప్రభాతవార్త



చౌటుప్పల్లోని అయ్యప్ప దేవాలయ పరిసరాలు అయ్యప్ప నామ స్మరణతో మారుమ్రోగింది. దేవాలయ ఆవరణలో దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి గురుస్వామి-కరుణశ్రీరెడ్డి, కుమార్తెలు సాత్వికరెడ్డి, శ్రీజారెడ్డిలు మహా పూడిజా కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి కరకమలములచేత నిర్వహించిన ఈ మహాపడిపూజ ఆద్యాంతం అయ్యప్ప నామ స్మరణ, భక్తుల జయజయ ధ్వనులు, నృత్యాల మధ్య సాగిన తీరు భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ నిజ జీవితంలో అన్ని వదులుకుని ప్రత్యేక అయ్యప్ప మాల ధరించి కులాలకు అతీతంగా అయ్యప్ప నామ స్మరణ చేసిన తీరును ఆయన వివరించారు. ఎంతో నియమ నిష్టలతో పూజలు చేసిన విధంగానే మాల విసర్జన చేసిన తర్వాత కూడా ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటే నిజ జీవితం ఎంతగానో మార్పు కన్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, 18వ వార్డు కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్, గురుస్వాములు తూర్పాటి శంకర్, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము, తిరందాసు జగన్నాథం, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్, కుంటల శశికాంత్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, గుత్తికొండ సుదీర్‌కుమార్, కిలారి వెంకటరమణ, ఉప్పాగుల నాగరాజు, బొడ్డు రాజేందర్‌రెడ్డి, బోరెం దయాకర్‌రెడ్డి, రామకృష్ణ, దేప అనిల్, పల్లం రాజేష్, పాశం కృష్ణ, అశోక్, దోర్నాల పాండు, కడారి నర్సింహా తదితరులున్నారు.

## చెత్తా సేకరణలో ప్రజలు సహకరించాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 12 (ప్రభాతవార్త





ప్రజలు తడి, పొడి చెత్తాలను వేర్వేరుగా డంపింగ్‌యార్డ్‌కు తరలించే వాహనాల్లో వేసి సహకరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. గురువారం స్థానిక మున్సిపాలిటీపరిధిలోని రాంనగర్‌బంధం డంపింగ్‌యార్డ్‌లో ప్లాస్టిక్, ఇతర చెత్త వేరు చేసి కంపోస్ట్ ఎరువుల తయారీకి ప్రజలు తమ ఇళ్లలోనేతడి, పొడి చెత్తను వేరుగా ఉంచి చెత్తా వాహనాల్లో వేసి రీసైకింగ్‌కు సహకరించాలన్నారు. అనంతరం డంపింగ్‌యార్డును సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తడి చెత్తలో ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు ఉండడంతో వేరు చేయడం ఇబ్బంది ఉందన్నారు. ఇలాంటిసమస్య తలెత్తకుండా చూడాలని, మున్సిపల్ కార్మికులకు, అధికారులకు ప్రజలు సహకరిస్తే డంపింగ్‌యార్డ్ నుండి వచ్చే దుర్వాసన, పొగఇతర ఇబ్బందులను అధిగమించాల్సారు. తక్షణమే తడి, పొడి చెత్త వేరుగా వేయాలని కోరారు. ఆయన కమిషనర్ యూసుఫ్, కౌన్సిలర్ చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. డిసెంబర్ 12 (ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు గురువారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎరుకుల సుధాకు రాజకీయ బిక్ష పెట్టిందే గొంగిడి దంపతులు

### -బీఆర్ఎస్ శ్రేణులు

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా ఆమె భర్త ఎరుకల హేమేందర్ గౌడ్ కు రాజకీయ బిక్ష పెట్టిందే ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి తోటకూరి అనురాధ బీరయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఆరె శ్రీధర్ గౌడ్ లు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పదేళ్లలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు ఎక్కడ అవినీతికి పాల్పడలేదని, నిరంతరం ప్రజాసేవ కోసమే పని చేశారన్నారు. కానీ మున్సిపల్ చైర్ పర్సన్ సుధా భర్త హేమేందర్ గౌడ్ తనకున్న అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. పందుల పేరు, కోతుల పేరు చెప్పుకొని హేమేందర్ గౌడ్ మున్సిపల్ లో లక్షల రూపాయల బిల్లును స్వాహా చేశారని తెలిపారు. బడుగు బలహీనవర్గాలకు చెందిన సుధా హేమేందర్ ను యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గా గొంగిడి దంపతులు చేస్తే వాళ్ళనే విమర్శించడం తగదన్నారు. తల్లిదండ్రులుగా భావించి అన్నం పెట్టిన గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి లకే సున్నం పెట్టిన చరిత్ర ఎరుకల హేమేందర్ కు దక్కిందన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల కానుగు బాలరాజు, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ లు గొంగిడి దంపతులను విమర్శించే ముందు తమ స్థాయి ఏమిటో గుర్తు పెట్టు కోవాలన్నారు. ఆలేరు అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తే వ్యక్తి గతంగా విమర్శించడం వాళ్ళ విజ్ఞతకు వదిలేస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు బూడిద సురేందర్, ఆవుల మమత సాయి, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు వాసం రమేష్, పట్టణ కార్యదర్శి శిఖ శ్రీనివాస్, చిత్తర్ల బాలయ్య, బండ రామస్వామి, బరిగె జానీ, గ్యాదపాక క్రాంతి, దండబోయిన వీరేష్, బండి వాసు, గుంగంటి బాబురావు, కాంటేకార్ పవన్, పాండవుల భాస్కర్, షేక్ దావూద్, నజీర్ తదితరులున్నారు.

## నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

భువనగిరి రూరల్ డిసెంబర్ 12 (ప్రభాతవార్త:

పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని రోడ్డుమరమ్మత్తులు, అండర్ డ్రైనేజీ పైప్లైన్ నిర్మాణం కొరకు యాభై లక్షల నిధులు మంజూరు చేయాలని గురువారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ బోర్డులో జరుగుతున్న పైప్ లైన్ పనులు పూర్తి చేయుటకు, పాడైపోయిన అంతర్గత రోడ్డులను పునర్నిర్మాణం చేయుటకు అధికారుల అంచనా వేసినట్లు తెలుపగా దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ అధ్యక్షులు కాల్వ నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు సాల్వేరు ఉపేందర్, శేఖర్ , సర్వేశ్వరం పాల్గొన్నారు.

## నేడు అంగరంగ వైభవంగా జాన్ పహాడ్ సైదులు బాబా దర్గా ఉర్సు పండుగ

....వేములపల్లి,డిసెంబర్12 (ప్రభాతవార్త..



.. మండల పరిధిలోని ఆమనగల్ గ్రామంలోని శివాలయం ప్రక్కన ఉన్నటువంటి జాన్ పహాడ్ సైదులు బాబా దర్గా దగ్గర ఉర్సు పండగను నేడు అంగరంగ వైభవ నిర్వహించడం జరుగుతుంది. కావున వివి ధప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో దర్గా ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడుతోందని, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుంది...